నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం, 15 నవంబర్ 2025
అనంతపురం
శ్రీ సత్యసాయి
పేజీలు 19




## నిఘా నీడలో ఆధ్యాత్మిక కేంద్రం

### రాష్ట్ర కేంద్ర బలగాలు చేరుకుంటున్న వైనం

ఉగ్రవాదుల కదలికల నేపథ్యంలో హై అలర్ట్



**భగవాన్ సత్యసాయిబాబా శతజయంతోత్సవాలను పురస్కరించుకొని ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో కేంద్ర రాష్ట్ర బలగాలు చేరుకుంటడంతో పుట్టపర్తి చుట్టుపక్కల ప్రాంతాలన్నీ పోలీసులు తమ ఆధీనంలో తీసుకోవడానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. సత్య సాయి ట్రస్ట్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని శత జయంతోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహి ంచడానికి భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు.**

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, తో పాటు దేశవ్యాప్తంగా దాదాపు పదిమంది ముఖ్యమంత్రులు కేంద్ర రాష్ట్ర మంత్రులు తరలివస్తున్న సందర్భంగా.. పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. జయంతి ఉత్సవాలు మరో 8 రోజులు ఉండగానే పుట్టపర్తి వ్యాప్తంగా పోలీసు యంత్రాంగం భారీ ఎత్తున చేరుకుంటోంది. ముఖ్యంగా, తమిళనాడు తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుంచి పోలీసు బలగాలు చేరుకుంటుండగా ఈనెల 19న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 22న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రానున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా కేంద్ర బలగాలు సైతం పుట్టపర్తికి వస్తున్నాయి. ప్రధానమంత్రి, రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో పుట్టపర్తిని తమ స్వాధీనంలోకి తీసుకోవడానికి సర్వం సిద్ధం చేశారు.

03

### 17 నుంచి పుట్టపర్తి శిల్పారామంలో

## సాంస్కృతిక కార్యక్రమాలు

### జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి 23వరకు స్థానిక శిల్పారామంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 5.30 “గం”నుండి రాత్రి 8.30 “గం” వరకు వివిధ ప్రముఖ సంగీత నృత్య కళా సంస్థల ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనలు ఉచితంగా నిర్వహిస్తున్నారన్నారు. 17న సోమవారం తొలిరోజు శ్రీదేవి గ్రూప్ కూచిపూడి డాన్స్ అకాడమీ అనంతపురము కళాబృందం, 18న మంగళవారం పుట్టపర్తి శ్రీ సాయి విద్యాలయం డాన్స్ స్కూల్ వారి కార్యక్రమాలు.. 19న బుధవారం శ్రీమతి శాంతి గ్రూప్ అనంతపురం కళాబృందం, 20నగురువారం కళ్యాణచక్ర వర్తి డాన్స్ గ్రూప్ అనంతపురము కళాబృందం బృందం, 21న శుక్రవారం శ్రీమతి శ్వేతా ప్రసన్న డాన్స్ అకాడమీ భరతనాట్యం బెంగళూరు బృందం, 22న శనివారం శనివారం

మిగతా 2లో



### 16న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పుట్టపర్తికి రాక

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలలో భాగంగా ఈనెల 16న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పుట్టపర్తికి రానున్నారు. శ్రీ సత్య సాయి శత జయంతి వేడుకలు ఈనెల 13 నుంచి 23 వరకు వైభవంగా జరగనున్న నేపథ్యంలో 16వ తేదీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి శ్రీ సత్య సాయి బాబా మహాసమాధిని దర్శించుకోవడానికి పుట్టపర్తికి వస్తున్నట్టు అధికార వర్గాల ద్వారా తెలిసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాకను పురస్కరించుకొని ప్రశాంతి నిలయంతో పాటు పుట్టపర్తి పట్టణంలో పోలీసు బందోబస్తు విస్తృతం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి రాకపోకల సమయాలు తెలియాల్సి ఉంది.

## ల్యాబ్ టెక్నీషియన్ల అవినీతి రాజ్యం?



**ల్యాబ్ రిపోర్టు అంటే రోగి ప్రాణం. అది నిజమై ఉండాలి. అది నిపుణుల చేతుల మీదుగా రావాలి. కాని అర్హతలేని వ్యక్తులు, అనుమతుల్లేని ల్యాబ్‌లు, డాక్టర్ల సంతకాల దుర్వినియోగం ఇవన్నీ ప్రజల ఆరోగ్య భద్రతను తీవ్రంగా ప్రమాదంలోకి నెట్టుతున్న వాస్తవాలు. ప్రతి రోగి ఒక సజీవ ప్రాణం,అతడి రిపోర్ట్ ఒక వ్యాపార పరికరం కాదు. సమాజం దీనిపై మేల్కొనాలి. వైద్యాధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆరోగ్యంతో చేసే ఈ ఆట ఆగాలి.**

03

### అనుమతులు లేకుండా ల్యాబ్‌ల దందా..

### రూ.లక్షల్లో లావాదేవీలు?

అనంతపురం ఏపీ,క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో ఆరోగ్య వ్యవస్థను కుదిపేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనంతపురం నగరంలోని చుట్టుపక్కల పరిసరాల్లో ఉన్న ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్లు అర్హతలు లేకుండా భారీ స్థాయిలో ల్యాబ్‌లను నడుపుతూ, కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారని స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అర్హతలు లేకపోయినా.. డిజిటల్ సంతకాలదే దందా? ఈ ల్యాబ్‌లు నడపడానికి అవసరమైన బయోగెమిస్ట్రీ, మైక్రోబయాలజీ అర్హతలు లేకపోయినా, సైన్ అథారిటీ ఉన్న డాక్టర్ల సంతకాలు డూప్లికేట్‌గా వాడుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది ప్రభుత్వ డాక్టర్లు ఇతర చోట పనిచేస్తున్నప్పుడే ల్యాబ్‌లు రిపోర్టులు ఇచ్చిన సంఘటనలు కూడా కనిపిస్తున్నాయని



### ప్రజా సమస్యల పరిష్కారం కోసమే

## ప్రజా దర్బార్

### మీ ఎమ్మెల్యేగా సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత నాపై ఉంది

**వైసిపి నాయ కుల కలలు కలలు గానే మిగిలిపోతాయి**

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక- ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

కదిరి, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని నిజాంవలి కాలనీలో ఉన్న 13,14, 15, 11, 17 వార్డుల పరిధిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని నిజాంవల్లి కాలనీలో పేదలు ఎక్కువగా ఉన్నారని, ప్రజల సమస్యలు పరిష్కారం కోసం నేరుగా మీ వద్దకు

మిగతా 2లో

## నాగలాపురం పంచాయతీలో రూ. 1.60 కోట్లు నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

### పార్టీ మండల అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి,



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలోని నాగలాపురం పంచాయతీలో రూ. 1.60 కోట్లు నిధులతో ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆదేశాలతో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి అట్టాసంగా నాగలాపురం– తిమ్మాలాపురం కల్వర్టు, బీటీ రోడ్లకు సంబంధించి కోటి 60 లక్షల నిధులతో నూతనంగా రోడ్డు నిర్మాణ పనులకు, అభివృద్ధి పనులకు మోహన్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి తో కలిసి పల్లె పల్లె సదాశివరెడ్డి భూమి పూజ నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో వేగంగా అభివృద్ధి దిశగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి దాసనాయక్, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు గోవిందు, దొడగట్ట మాజీ సర్పంచ్ రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, కెసి హనుమంతు, సి.దేవేంద్ర, కే లింగారెడ్డి, తిమ్మాలాపురం బొజ్జప్ప, రాజేష్ , తెదేపా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

▸▸ మొదటి పేజీ తరువాయి

వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు అధికంగా వస్తున్నాయని, మున్సిపాలిటీలో ఇల్లు, పింఛన్లు, డ్రైనేజీలు ఇతరత్రా సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కందికుంట వివరించారు. గతంలో రేషన్ షాపుల్లో కూడా సరుకులు కూడా సక్రమంగా పంపిణీ చేయలేదు. ప్రస్తుత ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేషన్ దుకాణాల్లో బియ్యం, పంచదార, గోధుమ పిండి, ఇతర వాటిని అందజేస్తున్నట్లు వివరించారు. అలాగే సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలియజేశారు. అంతేకాకుండా ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయా ? ఉచిత బస్ ప్రయాణం ? నాలుగు వేల పింఛన్ వస్తోందా? తల్లికి వందనం నగదు జమ అయిందా? అంటూ మహిళలను ఎమ్మెల్యే ప్రకటించడంతో మహిళలు ప్రతి ఒక్క పథకం అందుతోందని ఎమ్మెల్యేకు తెలిపారు. మీ ఎమ్మెల్యేగా మీ సమస్యలను



పరిష్కరించాల్సిన బాధ్యత తనపై ఉందని అందుకే పేదలు ఎక్కువగా ఉన్న నిజాంపల్లి కాలనీలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైసిపి నాయకులు మళ్లీ తాము అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారని అవి కలలుగానే మిగిలిపోతాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, తహసిల్దార్ మురళి కృష్ణ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పీవీ పవన్ కుమార్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కమిషన్ డైరెక్టర్ పర్వీన్ బాను, మున్సిపల్ చైర్మన్ దిల్షాద్ ఉన్నీసా, వైస్ ఛైర్మన్లు రాజశేఖర్ ఆచారి , షేగు బాబయ్య,స్థానిక వార్డుల కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జీలు, బూత్ యూనిట్ ఇంచార్జీలు,టీడీపి కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## బడి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి

### మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : బడి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప తెలిపారు. శుక్రవారం వజ్రకరూర్ మండల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాలను ఎంఈఓ 2 తిమ్మప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని పరిశీలించారు. నిర్దేశిత మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. బడి పిల్లలకు భోజనం సక్రమంగా అందడం లేదని ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తప్పవని భోజన ఏజెన్సీ నిర్వాహకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల హెచ్ఎం ఎస్. జబీన్ ఫాతిమా పాల్గొన్నారు.

## ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : విద్యార్థిని విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే గ్రంథాలయాలకు రావడం అలవాటు చేసుకోవాలని ఎంఈఓ ఎర్రిస్వామి, వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, హెచ్ఎం. కే టి డి రంగ ప్రసాద్, సామాజికవేత్త బెంజిమెన్ తెలిపారు. వజ్రకరూర్ మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో శుక్రవారం 58వ గ్రంథాలయ వారోత్సవ ప్రారంభ వేడుకలు గ్రంథ పాలకులు మీనుగ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన వక్తలు బాలల దినోత్సవం పురస్కరించుకొని శాఖ గ్రంథాలయంలో చదువుల తల్లి సరస్వతి దేవి, చాచా నెహ్రూ, వినాయకుని చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయానికి హాజరు కావడం దినచర్యగా భావించాలన్నారు. ఇక్కడ లభించే విలువైన పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని గుర్తు చేశారు. గ్రంథాలయాల్లో వార్తాపత్రికలతో పాటు విజ్ఞానాన్ని పెంచే ఎన్నో రకాల విలువైన పుస్తకాలు లభిస్తాయని, వాటిని బాగా చదివి విషయపరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. ఇక్కడ లభించే విజ్ఞానం భవిష్యత్తులో తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని గుర్తు చేశారు. నేటి నుంచి నవంబర్ 20వ తేదీ వరకు నిర్వహించే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వాటిలో విద్యార్థిని విద్యార్థులు విధిగా పాల్గొనాలని గ్రంథాలయ అధికారి మీనుగ శ్రీనివాసులు కోరారు. బాలల దినోత్సవం సందర్భంగా గ్రంథాలయ పాలకులు విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పెన్నులతో పాటు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని మానేద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం

### ఆకుతోటపల్లిలో ప్రజలకు ఎస్కేయూ ఫార్మసీ కళాశాల విద్యార్థుల అవగాహన




అనంతపురం మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ యూనిట్ –1 ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్ శుక్రవారం ఐదవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు "ప్లాస్టిక్‌ను నివారించండి – పర్యావరణాన్ని కాపాడండి" అనే అంశంపై ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో గ్రామస్థులకు ప్లాస్టిక్ నివారణ గురించి అవగాహన కల్పించి... ప్లాస్టిక్ కవర్లను వాడడం మానేసి.. క్లాత్ సంచి వాడి... పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు.ఆకుతోటపల్లి గ్రామస్థులకు 100 క్లాత్ సంచీలు ఉచితంగా విద్యార్థులు పంపిణీ చేశారు. అనంతరం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖన పోటి నిర్వహించారు. ఫాన్సీ డ్రెస్ పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి పాఠశాల విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీ.ఫార్మసీ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి. సత్య సౌమ్య పాల్గొన్నారు.

## తెదేపా మరియప్ప పుట్టినరోజున భోజనం, స్వెటర్లు పంపిణీ



కనేకల్లు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేలూరు మరియప్ప పుట్టినరోజు సందర్భంగా మరియు చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా కనేకల్ క్రాస్ నందుగల ఆర్డిటి నందు చిన్న పిల్లలకు భోజన వసతి అలాగే స్వెటర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాపురం సర్పంచ్ జయరామ్ చౌదరి, శరన్న గౌడ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్‌బాషా, డాక్టర్ రంగయ్య, పాల్గొన్నారు.

## సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం, చాచా నెహ్రూ జయంతి వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన బెలుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం భారతదేశపు మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి –2 హరికృష్ణ పాల్గొన్నారు. కరస్పాండెంట్, ఎంఈఓ విద్యార్థులతో కలిసి చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఎంఈఓ –2 హరికృష్ణ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ తన జీవితాంతం పిల్లలను అభిమానించారు, మరియు ప్రేమించేవారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని, అందుకే వారిని బాగా తీర్చిదిద్దాలని బాగా చదివించాలని అభిప్రాయపడ్డారు. నెహ్రూ దేశానికి చేసిన సేవలను గుర్తించడంతోపాటు, పిల్లలంటే ఇష్టం కాబట్టి నెహ్రూ జయంతిని బాలల దినో త్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు వకృత్వపు, వ్యాసరచన, వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహిం చారు. ముఖ్యంగా నెహ్రూ వేషధారణ తో చిన్నారి సుశాంత్ రెడ్డి ఎంతగానో ఆకట్టుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ –2 హరికృష్ణ, కరస్పాండెంట్ మారెన్న, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణం, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య, శైలజ, రషీద, నాగవేణి, మమత, ఎర్రిస్వామి, శిరీష, మాలశ్రీ, అంజలి, నవీన, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 17 నుంచి పుట్టపర్తి శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

శ్రీ లలిత నాట్య కళా నికేతన్ ధర్మవరం కళాబృందం, 23న ఆదివారం శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకల రోజున శ్రీమతి రాగిణి అయ్యార్ బెంగళూరు కళాకారుల బృందం ఆధ్వర్యంలో కళా ప్రదర్శనలు జరుగుతున్నాయన్నారు. శ్రీ సత్య సాయిబాబా శత జయంతి సందర్భంగా స్థానిక శిల్పారామంలో ఈనెల 15 నుండి 25 వరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అఖిల భారత డ్వాక్రా బజార్– 2025 ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో స్వయం సహాయక సంఘాలు మరియు గ్రామీణ కళాకారులు తయారు చేసిన చేనేత హస్త కళలు మరియు ఆహార ఉత్పత్తుల ప్రదర్శన హస్తకళలు, గృహ అలంకరణలో చేనేత ఉత్పత్తులు డ్వాక్రా బజార్ లో అమ్మకాల నిమిత్తం స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు మరియు భక్తాదులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు.

## ఏ నిబంధనల ఆధారంగా వర్కర్ల పోస్టులు భర్తీ చేశారో..?

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** : జిల్లా బీసీ సంక్షేమ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న వర్కర్ల పోస్టులను ఆప్కస్ ద్వారా పోస్టులను భర్తీ చేయాలంటే.. ప్రభుత్వ అనుమతితో నోటిఫికేషన్ విడుదల చేసి..ధరఖాస్తులను స్వీకరించి.. పోస్టులను భర్తీ చేయాలి. అయితే గత సంవత్సర కాలంలో జిల్లా బీసీ సంక్షేమ వసతి గృహాల్లో ఎలాంటి నోటిఫికేషన్లు లేకుండా..పలు అప్కస్ పోస్టులను భర్తీ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటితో పాటు ప్రైవేట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ వసతి గృహాల్లో వర్కర్ల పోస్టులను..ఎలాంటి గైడ్‌లైన్స్, అర్హతలను పాటించకుండా..కేవలం డబ్బులు ఇచ్చిన వారికే...పోస్టులను కట్టబెట్టేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. వర్కర్ల పోస్టుల భర్తీలో శాఖలోని కొందరు అధికారులు, వార్డెన్లు కీలకంగా వ్యవహరించి.అక్రమాలకు పాల్పడినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## కేజీబీవీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న

### మలేరియా అధికారి ఓబులు



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: దోమకాటు వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రాణాంతకమని, వారంలో ఒకసారి డ్రైడే నిర్వహించడం ద్వారా దోమల పెరుగుదలను తద్వారా వాటి వల్ల వచ్చే వ్యాధులను అరికట్టవచ్చని జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు తెలిపారు. శుక్రవారం గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్ రికార్డులను సవివరంగా పరిశీలించి, వివిధ వ్యాధుల నిర్ధారణ ప్రక్రియపై సమీక్షించారు. తదనంతరము కే జీ బీ వి స్కూల్ ను సందర్శించి విద్యార్థులకు దోమ కాటు వల్ల వచ్చే జబ్బులు , వాటి నియంత్రణ గురించి అవగాహన కల్పించారు. అనంతరం భూపసముద్రం సచివాలయంలో నిర్వహించిన ఫ్రైడే%–%డ్రైడే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. బకెట్లు, చిన్న పాత్రలు, డ్రములు, పాత్రల మూతలు, ప్లాస్టిక్ గ్లాసులు, టైర్లు వంటి వాటిని వారానికి ఒకసారి ఖాళీ చేసి, కనీసం గంటసేపు ఆరబెట్టిన తర్వాత మాత్రమే మళ్లీ ఉపయోగించాలి అని సూచించారు. దోమల జననం తొలి దశలోనే అడ్డుకట్ట వేసి వ్యాధుల వ్యాప్తిని గణనీయంగా తగ్గించవచ్చని ఓబులు తెలిపారు. ప్రజలందరూ దీనిపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.ఏమైనా జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే ఎటువంటి అశ్రద్ధ చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ గిరిధర్ రెడ్డి, వైద్యాధికారి డా. రామ్ కిషోర్, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ షబానా, హెల్త్ సూపర్వైజర్ శాంతకుమారి, ఏఎన్ఎం సావిత్రి, మలేరియా హెల్త్ అసిస్టెంట్లు ఎర్రిస్వామి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు, రవి రాజు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# నిఘా నీడలో ఆధ్యాత్మిక కేంద్రం

▸▸ మొదటి పేజీ తరువాయి

పోలీసు బలగాలు ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలుగా పుట్టపర్తి చుట్టుపక్కల ప్రాంతాలను అనుమానిత ప్రాంతాలను పరిశీలించి జల్లెడ పడుతోంది. భగవాన్ సత్య సాయి బాబా సమాధి ని దర్శించనున్న నేపథ్యంలో ప్రధాని, రాష్ట్రపతి బందోబస్తు పర్యవేక్షించే కేంద్ర బలగాలు పుట్టపర్తికి చేరుకుంటున్నాయి ప్రధానమంత్రి పర్యటన సంబంధించి అధికారికంగా వెలువడడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పుట్టపర్తి పరిసర ప్రాంతాలను సైతం పోలీసు బలగాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి.

**అడుగడుగున సీసీ కెమెరాలు :** పుట్టపర్తిలో అడుగడుగునా సీసీ కెమెరాలు సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఏ చిన్న పార్టీ అవాంఛనీయ సంఘటన చోటు చేసుకున్న క్షణాల్లో ఆ సంఘటనలు పట్టేయడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయుక్తమవుతున్న నేపద్యంలో వాటికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. భగవాన్ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు పూర్తయ్యే వరకు జిల్లా పోలీసులతో పాటు కేంద్ర ప్రభుత్వం సైతం ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. కేంద్ర బలగాలో కూడా పుట్టపర్తి పై నిఘా కన్ను వేసింది. సత్యసాయి బాబా జయంతి వేడుకలు పూర్తయ్యే వరకు జిల్లా పోలీసులతో పాటు కేంద్ర ప్రభుత్వం సైతం ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తోంది. ఢిల్లీలో పేలుళ్ల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ ఒకవైపు కఠిన చర్యలు తీసుకుంటూనే మరోవైపుప్రత్యేక నిఘా



పెట్టి పుట్టపర్తి పైనే తమ దృష్టిని సారించింది.

**వేలాది మంది పోలీసులతో నిఘా :** ఎప్పుడూ ఎన్నడూ లేని విధంగా సత్యసాయి జయంతి ఉత్సవాలను కానీ విని ఎరుగని రీతిలో ఏడాది నిర్వహిస్తున్న దృష్ట్యా దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. పుట్టపర్తి ఇప్పటికే విదేశీ స్వదేశీ భక్తుల రాకతో సందడే సందడి నెలకొంది. లాడ్జిలన్నీ ఫుల్ కావడంతో ట్రస్ట్ సభ్యులు భక్తుల కోసం ప్రత్యేక షెడ్లను కూడా ఏర్పాటు చేశారు. వేలాదిమంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, సతీష్ కుమార్, బందోబస్తు పై పూర్తిగా నిఘా ఉంచి ఎక్కడ లోటుపాట్లు రానీయకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. లక్షలాదిమంది భక్తులు పుట్టపర్తికి వస్తారని అంచనా వేసిన నేపథ్యంలో అడుగడుగునా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పోలీస్ బందోబస్తు సందర్భంగా పోలీసులకు బలగాలకు వసతి సౌకర్యం కూడా ట్రస్టు సభ్యులు సమకూర్చారు.

# అంతర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కేజీబీవీ విద్యార్థులు



కూడేరు మేజర్ న్యూస్: అంతర్ రాష్ట్ర స్థాయికి కూడేరు కె.జి.బి.వి విధ్యార్థినియులు స్కూల్ గేమ్స్లో జరిగిన అండర్ 14/17 అంతరాష్ట్ర కబడ్డి పోటిలకు ఎంపిక అయినట్లు కేజీ విపి పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెలలో అండర్ 14 విద్యార్థినియులుకు 22 నుండి 24 వరకు క్రిష్ణ జిల్లా నోబుల్ కాలేజ్ మజిలి పట్నం లో జరుతాయి.అని తెలిపారు ఇద్దరు కేజీవిబి విధ్యార్థినియులు. బానుశ్రీ, అక్షిల్ అలాగే అండర్ 17 విభాగం లో ఇద్దరు విద్యార్థినియులు 22 నుండి 24 వరకు కర్నూల్ జిల్లా లో జరుగుతాయి అని విధార్థినియులు నంద్రు-ప్రియ, నవ్యశ్రీ పాల్గొంటారు అని పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలిపారు.

# ఘనంగా బాలల దినోత్సవం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : విద్యార్థులు అంటే చాచాజీ నెహ్రూకు అమితమైన ప్రేమ కలదని ఎంపీపీ దాసరి సునీత పేర్కొన్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థులు బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చాచాజీ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి విద్యార్థులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నెహ్రూ జీవిత చరిత్ర గురించి విద్యార్థుల కు వివరించారు. పాఠశాల గదిలో దేశ చరిత్ర ఉందని విద్యార్థులకు ఆమె తెలిపారు. విద్యార్థులకు పెట్టిన క్రీడల్లో కాసేపు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాగవేణి, ఉపాధ్యాయులు, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

# ల్యాబ్ టెక్నీషియన్ల అవినీతి రాజ్యం?

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రజలు చెప్పుకుంటున్నారు. ఒక రోగి రక్తం, షుగర్ టెస్ట్ చేయించుకుంటే..అది నిజంగా అర్హులైన నిపుణుడిచే పరిశీలించబడుతోందా? రిపోర్ట్ నిజమా? కచ్చితమా? అన్న సందేహం ప్రజల మనసుల్లో పెరుగుతోంది. “ఒకప్పుడు తినడానికి కూడా లేకుండా.. నేడు వేల రూపాయల దందా?” మునుపటి ఆర్థిక పరిస్థితి అంత బాగోలేకపోయిన ఈ ముగ్గురు వ్యక్తులు, ఈరోజు అనంతపురంలో అత్యంత ప్రభావవంతమైన ల్యాబ్ నెట్వర్క్ నడుపుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అనుమతులు లేకుండానే వందల సంఖ్యలో టెస్టులు ఒక్కో టెస్ట్కు భారీగా వసూళ్ల ప్రతి ప్రైవేట్ ఆస్పత్రిలో సొంత ల్యాబ్, ప్రతి రోజూ లక్షల రూపాయలు టర్నోవర్ డాక్టర్లకు 50%, 80% వరకు కమిషన్ ఇస్తున్నట్టు ఆరోపణలు ఇవి ప్రజల ఆరోగ్య భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.“కమిషన్ కోసం రిపోర్టులు, నిజమైన వైద్య సేవ ఎక్కడ?” ప్రైవేట్ ఆస్పత్రులు, ల్యాబ్ టెక్నీషియన్లు ఇస్తున్న అతి భారీ కమిషన్ కారణంగా రోగులకు అనవసరమైన టెస్టులు రాయిస్తున్నారని కూడా ఆరోపణలు ఉన్నాయి. అసలు రిపోర్టులు పక్కా క్వాలిటీతో ఉన్నాయా? రిపోర్టుల ఆధారంగా ఇచ్చే చికిత్స ఎంతవరకు జెన్యూన్? అన్న విషయం దేవుడికే తెలియాలన్న మాట ప్రజలు అంటున్నారు. జిల్లా వ్యాప్తంగా 300,400 ల్యాబ్లు, నియంత్రణ ఎక్కడ? అనంతపురం జిల్లా వ్యాప్తంగా 300,400 ఆస్పత్రులు వాటిల్లో చాలా చోట్ల సొంత ల్యాబ్లు రోజుకు వేలు లక్షలు, రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. అయినా వైద్యాధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ఆరోగ్యం ధారుణంగా ప్రమాదంలో!! సామాజిక స్పృహ అవసరం ల్యాబ్ రిపోర్టు అంటే రోగి ప్రాణం. అది నిజమై ఉండాలి. అది నిపుణుల చేతుల మీదుగా రావాలి. కాని అర్హతలేని వ్యక్తులు, అనుమతుల్లేని ల్యాబ్లు, డాక్టర్ల సంతకాల దుర్వినియోగం ఇవి అన్నీ ప్రజల ఆరోగ్య భద్రతను తీవ్రంగా ప్రమాదంలోకి నెట్టుతున్న వాస్తవాలు. ప్రతి రోగి ఒక సజీవ ప్రాణం, అతడి రిపోర్ట్ ఒక వ్యాపార పరికరం కాదు. సమాజం దీనిపై మేల్కొనాలి. వైద్యాధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి.

# ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందించాలి : సిడిపిఓ పద్మావతి



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: ప్రతి చిన్నారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని రాయదుర్గం ప్రాజెక్టు సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలో మల్లాపురం గ్రామంలో బాలల దినోత్సవం సందర్భంగా హాజరైన ఆమె మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని బిడ్డ పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరాల వరకు ఎదుగుదలపై దృష్టి సారించాలని క్రమం తప్పకుండా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలని అలాగే గర్భవతులు గర్భం దాల్చినప్పటినుంచి ప్రసాదించే వరకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని గర్భవతులకు సూచించారు అలాగే బాలింతలు ప్రసవించిన అనంతరం బిడ్డ పుట్టిన వెంటనే ముర్రపాలు తాపించాలని సలహాలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్ నమ్మ అంగన్వాడీ కార్యకర్తలు శోభారాణి మంజులాబాయి చంద్రకళ ఆయాలు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

### - గ్రంథాలయములో పిల్లల దినోత్సవం వేడుకలు



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి శాఖా గ్రంథాలయం నందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభమైనట్లు గ్రంథాలయ అధికారి బి. రవికుమార్ నాయుడు తెలిపారు. నెహ్రూ జయంతి సందర్భంగా , పిల్లల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు దేశ తొలి ప్రధానిగా దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. నేటి పిల్లలే రేపటి దేశానికి నిజమైన శక్తి స్వరూపాలని కొనియాడారు. చివరగా పిల్లలతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించడం జరిగిన ది. జన గణ మన జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగించడమైనది.విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వై.నాగరాజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉర్దూ పండిట్ మహమ్మద్ రఫీ, మ్యాథ్స్ టీచర్ మరియు ఎన్.సి. సి కోఆర్డినేటర్ హరినాథ్ గ్రంథాలయ అధికారి బి. రవి కుమార్ నాయుడు, ప్రభుత్వ గవర్నమెంటు హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రంథాలయ పాఠకులు ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు తమపంట వివరాలు సరిచూసుకోండి...ఎఓ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో 2025 ఖరీఫ్ లో సాగు చేసిన పంటభూముల వివరాలు,ఈక్రాఫ్ బుకింగ్ ,బీడు భూముల జాబితా సోషల్ ఆడిట్ నిమిత్తం ఉంచడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వారి పంటల వివరాలు సరిచూసుకోవాలని సూచించారు. ఎమైనా సమస్యలుంటే మీ రైతు సేవా కేంద్ర వ్యవసాయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 30 డివిజన్లో గుంతలమయమైన రోడ్డుతో ప్రజల ఇబ్బందులు

### వైసీపీ నాయకుడు బాలు సొంత డబ్బుతో మట్టిని కొనుగోలు చేసి.. గుంతలు పూడ్చివేత



అనంతపురము కార్పొరేషన్ మేజర్ న్యూస్ : నగరంలోని 30వ డివిజన్ లో పలుచోట్ల రోడ్డు గుంతలమయం కావడంతో... వాహనదారులు ఇబ్బందులు పడేవారు.. వర్షం పడిందంటే.. పరిస్థితి మరింత అద్వానంగా ఉండేది. పాలకులు పట్టించుకోకపోవడంతో.. స్థానిక వైసిపి నాయకుడు బాలు స్పందించి.. శుక్రవారం తన సొంత డబ్బుతో.. మట్టిని కొనుగోలు చేసి.. ట్రాక్టర్ల ద్వారా తరలించి.. గుంతలు పడిన రోడ్లలో.. మట్టిని.. వేయించి.. రోడ్లను పూడ్చి వేయించారు. వైసీపీ నాయకుడు చొరవతో.. గుంతలు పూడ్చి వేయడంపై.. పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## నూరు శాతం ఉపాధి కూలీలందరికీ ఈ-కేవైసీ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి

### ఏపీడి శ్రీ విజయ్ కుమార్



కూడేరు మేజర్ న్యూస్: ఉరవకొండ క్లస్టర్ ఏపీడి విజయ్ కుమార్ కూడేరు మండలం ఉపాధి సిబ్బందితో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి కూలీలందరికీ నూరు శాతం ఈ-కేవైసీ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని, ఫారం పాండు, సోక్ పిట్స్ ,కంపోస్ట్ పిట్స్ మరియు హౌసింగ్ 90 రోజులకు సంబంధించి బ్యాలెన్స్ పని దినాలు పూర్తిచేయాలని మిగిలిన అంశాలలో కూడా ప్రోగ్రెస్ కనబరచాలని తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య , ఈసి రాజేష్ కుమార్, సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




# ఘనంగా బాలల దినోత్సవం

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎరుకల కాలనీ లోఉన్న అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తు చేసుకుని నివాళులర్పించారు. పిల్లలకు చాచా నెహ్రూ వేషధారణ వేసి, నెహ్రూ ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అని, ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని పిల్లలకు సూచించారు. అనంతరం పిల్లలకి చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విన్నర్స్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రశాంతి, సెక్రటరీ రషీదా,సచివాలయం ఎం.ఎస్.కే లక్ష్మీదేవి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### రూ.32లక్షల56వేలు 43 మందికి రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజా వేదికలో శుక్రవారం బాధితులకు పంపిణీ చేశారు. ప్రజా వేదికలో ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ అనారోగ్యానికి గురై, బాధపడుతున్న కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 32 లక్షల 56 వేల రూపాయలు 43 మందికి చెక్కులను పంపిణీ చేశామన్నారు. నియోజకవర్గంలో ఎంతోమంది అభాగ్యులు అనారోగ్యంతో బాధపడుతూ, అప్పులు చేసి వారి ఆరోగ్యం సక్కదిద్దుకోలేకపోతున్నారని, ఇదే విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర కూటమి ప్రభుత్వం అనారోగ్యానికి గురైన అభాగ్యులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే సురేంద్ర బాబు అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు వేగవంతంగా రాష్ట్ర ప్రభుత్వం అందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు అన్నారు. అనంతరం చెక్కుల అందుకున్న బాధితులు సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు కృతజ్ఞతలు తెలిపి, ఎమ్మెల్యే సురేంద్రబాబును ఘన సన్మానం చేశారు.

## వివేకానంద స్కూల్లో చిల్డ్రన్స్ డే,పిల్లలతో కలిసి కేక్ కట్ చేసిన మండల సర్వేర్ ఆయేషా సిద్దిక



**కూడేరు మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ యందు శుక్రవారం చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల సర్వేరు ఆయేషా సిద్ధి పాల్గొన్నారు. ఆమె పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ.. నవంబర్14 జవహర్లాల్ నెహ్రూ కు పిల్లల అంటే చాలా ప్రేమ అని నేటి పిల్లలే రేపటి పౌరులని అమితమైన ప్రేమ కారణంగానెహ్రూ యొక్క పుట్టినరోజును దేశవ్యాప్తంగా చిల్డ్రన్స్, డేగా జరుపుకుంటున్నామని విద్యార్థుల ను ఉద్దేశించి ఆమె మాట్లాడారు.. అనంతరం పిల్లలందరికీ కేక్ కట్ చేసి మిఠాయిలు విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా,ఆటలు పాటలతో గెలుపొందిన విద్యార్థులకు, గతంలోపరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు,ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె.సూరిబాబు, ఉపాధ్యాయులు,అరుణ, బాను,మూర్తి,అనూష, రాజేశ్వరి,రమాదేవి, జయలక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆదరణ 3.0 పథకం ద్వారా అర్హులందరికి ఆధునాతన పనిముట్లను పంపిణి చేస్తాం

**కార్పొరేషన్ల డైరెక్టర్ల సమావేశంలో బీసీ కార్పొరేషన్ ఈడి జి.రామసుబ్బారెడ్డి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లాలో చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వెనుకబడిన వర్గాల ప్రజలకు బీసీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టే ఆదరణ- 3.0 పథకం ద్వారా అధునాథన పనిముట్లను పంపిణి చేసేందుకు చర్యలు తీసుకుంటామని బీసీ కార్పొరేషన్ ఈడి జి.రామసుబ్బారెడ్డి తెలిపారు.ఈనెల 4,5,6 తేదీలల్లో విజయవాడలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో ఆధరణ 3.0 పథకం అమలుపై ద్వారా వర్క్‌షాప్‌లో పాల్గొన్న అనంతపురము, సత్యసాయి జిల్లాలకు చెందిన వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లతో శుక్రవారం నగరంలోని బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో ఈడి రామసుబ్బారెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ల డైరెక్టర్లు మాట్లాడుతూ చేతివృత్తి దారులు ప్రస్తుతం వాడుతున్న పనిమూట్లు.. కాలం చెల్లడంతో..పనిచేయడానికి ఇబ్బందులు పడుతున్నారని.అదునాథన పనిముట్లు అందించాలని కోరారు. ఈడి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ డైరెక్టర్లు తెలిపిన సలహాలు, సూచనల అమలుకు చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ఈ సమావేశంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, వై. రామంజినేయులు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మి నరసింహులు, నాయి బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కె. కొండన్న, వాల్మికి, బొయ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మి నరసింహ మూర్తి, కుమ్మరి శాలివాహన కార్పోరేషన్ డైరెక్టర్ వెంకట సుబ్బయ్య, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ బి.పవన్ కుమార్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుసేన్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్లు వి. శ్రీదేవి, వి.శ్రీనివాసులు, కురుబ కార్పొరేషన్ డెరెక్టర్ బి. శ్రీనివాసులు, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు



## ఉరవకొండలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

### చాచా నెహ్రూ చిత్రపటానికి నివాళులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి హెచ్. ఈశ్వరప్ప, గ్రంథాలయ అధికారి వై. ప్రతాపరెడ్డి తెలిపారు. శుక్రవారం శాఖ గ్రంథాలయం ఉరవకొండలో మొదటి రోజు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వారోత్సవాలకు ఎంఈఓ హెచ్. ఈశ్వరప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న అపార పుస్తక సంపద ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బయట ఎక్కడ లభించని పురాతన పుస్తకాలు గ్రంథాలయంలో మాత్రమే అందుబాటులో ఉంటాయని గుర్తు చేశారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం మనందరి బాధ్యత అని గ్రంథాలయ ఉద్యమకారులైన ఎస్. ఆర్ రంగనాథన్, కల్లూరు సుబ్బారావు, అయ్యంకి వెంకటరమణయ్య మొదలగువారి కృషితోనే ప్రస్తుతం అన్ని గ్రంథాలయాలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. అలాగే తనకు సాహిత్యం మీద మక్కువ గ్రంథాలయం ద్వారానే పెరిగిందని, ప్రతి పుస్తకానికి ఒక పాటకుడు ఉండాలని అన్నారు. టెక్నాలజీ ఎంత పెరిగినా పుస్తకం విలువ మాత్రం తగ్గ లేదని చెప్పారు. గ్రంథాలయ అధికారి వై ప్రతాపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు అన్ని రకాల పుస్తకాలు చదవాలని, ఏ ఒక్క పుస్తకం తక్కువ కాదని , చిన్న పుస్తకం చదవడం ద్వారా ఎంతో జ్ఞానం సంపాదించుకునే విసులుబాటు ఉంటుందని అవగాహన కల్పించారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు పలు రకాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఆసక్తిగా పాల్గొని విజేతలుగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



## సమస్యలు త్వరగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

### ఎమ్మెల్యే అమిలినేని

**ఓపికతో ప్రజల సమస్యలు విని వాటి పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే**

**అర్జీదారుల సమస్యల పరిష్కారంలో అలసత్వం చేయకండి**

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి ప్రజలు పాల్గొని ప్రజలు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పిర్యాదుల పరిష్కారం వేదికలో స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, అర్జీదారులు ఏదైతే సమస్య అని విన్నవించారో వాటిని సంబంధిత శాఖ అధికారులు అలసత్వం ప్రదర్శించ కుండా వీలైనంత త్వరగా పరిష్కరించాలని వారు తిరిగి అర్జీలు ఇచ్చేవిధంగా చేయకుండా చూడాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. అర్జీలతో వచ్చిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే ఓపికతో వారి సమస్య విని వాటిని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక యాప్ లో నమోదు చేయించి అధికారులు ఎప్పటిలోగ పరిష్కరిస్తారో వారి చేత అర్జీదారులకు తెలియజేశారు. ఎక్కువగా భూములకు సంబందించినవే ఉండటంతో రెవెన్యూ అధికారులు గ్రామాల్లోకి వెళ్లి వాటిని తెలుసుకుని పరిష్కరించాలని, పింఛన్లు రాని వారికి ఎందుకు రావడం లేదు కారణాలు తెలుసుకుని ఎంపీడీఓకు అక్కడే సదరం స్లాట్ బుక్ చేయించి వాటిని దగ్గరుండి చూడాలని అధికారులకు తెలిపారు. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ బల్బులు లేక బయట విషసర్పాలు ఎక్కువగా తిరుగుతున్నాయని, తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని మహిళలు ఎమ్మెల్యే కి విన్నవించగా వెంటనే మున్సిపల్ కమీషనర్ ను పిలిపించి 15 రోజుల్లోగా కొత్త బోరు వేయించి కనెక్షన్ ఇచ్చి నీరు అందించాలని మూడు రోజుల్లో విద్యుత్ బల్బులు వేసి సమస్య పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ వంశీ కృష్ణ భార్గవ్, విద్యుత్ శాఖ డిఈ రాజశేఖర్, పంచాయతీ రాజ్ డి ఆర్ రాజన్న, డి ఎస్ పి రవి బాబు, మార్కెట్ యాడ్ చైర్మన్ లక్ష్మీదేవి, మున్సిపాలిటీ ఇంచార్జ్ చైర్మన్ మారెప్ప, మండల స్థాయి అధికారులు రెవిన్యూ తహసీల్దార్లు, ఎంపీడీఓలు, గృహ నిర్మాణం శాఖ ఏఈలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### అనుమతులు లేకుండా నిర్మించిన..

## భవనాలను చట్టబద్దత చేసుకునేందుకు బీపీఎల్ స్కీమ్

### నగరంలో భవనాల యాజమనులను ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి

**నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి**

**అనంతపురము కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగరంలోని భవన నిర్మాణ అనుమతులు తీసుకోకుండా... అనుమతులు తీసుకుని..నిబంధనలకు విరుద్దంగా నిర్మాణాలు చేపట్టిన యాజమనులకు...అలాంటి భవనాలు చట్టబద్దత తీసుకునేందుకు "బిల్డింగ్ ఫైనల్జేషన్ స్కీమ్ (బీపీఎల్)-2025 స్కీమ్‌ను విడుదల చేసినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంకు 1985 జనవరి 1 నుండి...2025..ఆగష్టు 31 మధ్య కాలంలో అనుమతి లేకుండా..అనుమతి నిబంధనలకు విరుద్దంగా నిర్మించిన భవనాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములు, ట్యాంక్ బెడ్, నది పరివాహక ప్రాంతం, మాస్టర్ ప్లాన్ రోడ్డు ల్కెన్, తీరప్రాంత నియంత్రణ, స్వతంత్ర్య వివాదంలో భవనాలకు ఈ పథకం వర్తించదన్నారు. ఈ పథకం ధరఖాస్తు చేసుకునే భవనాల యాజమనులు ఆన్‌ల్కెన్ ద్వారా మాత్రమే డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.ఏపి.జివోవి.ఇన్ లో మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలని, ధరఖాస్తు గడువు కూడా.. నోటిఫికేషన్ విడుదల్కెన 120 రోజుల్లోపు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ధరఖాస్తుతో పాటు రిజిస్టర్ సేల్ డిడ్ కపీ, ప్లాన్, బిల్డింగ్ ఫోటోలను అప్‌లోడ్ చేయాలని, నిర్మాణభద్రత సర్టిఫికెట్, ఇండెమెనిటి బాండ్లతోతో భూమి మార్కెట్ విలువ,ఉల్లంఘన శాతంగా ఆధారంగా..ధరఖాస్తుతో పాటు రూ.10వేలు మందస్తుగా చెల్లించాలని తెలిపారు. ఈ పథకం ప్రకారం ధరఖాస్తు చేసుకుంటే..ప్రభుత్వం కల్పించే రాయితీలు లభిస్తాయని..ధరఖాస్తు చేసుకోకపోతే ..అలాంటి భవనాలను కూల్చివేసి...సిలింగ్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని, భవిష్యత్‌లో కొత్త భవనాలకు అనుమతులు నిరాకరించబడతాయని తెలిపారు. ఈ ఏడాది ఆగష్టు తర్వాత నిర్మించిన భవనాలకు బీపీఎస్ స్కిమ్ వర్తించదని, ధరఖాస్తు చేసి తరువాత నిర్మాణలు చేపట్టిన..ధరఖాస్తు రద్దు చేయబడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. నగరంలో అనుమతులు లేకుండా భవనాలు నిర్మించిన.. నిబంధనలు విరుద్దంగా నిర్మించిన భవనాల యాజమనులను ఈ పథకాన్ని సద్వినియోగం వినియోగించుకుని..చట్టబద్దత కల్పించుకోవాలని కమిషనర్ తెలిపారు.



## నాసా కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు, ప్రిన్సిపాల్ ఫిలిప్

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో నాసా ప్రాజెక్ట్ నిర్వహణలో భాగమైన పద్నాలుగు మంది విద్యార్థులకు శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు నాసా కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ప్రాథమిక స్థాయిలో ఇలాంటి ప్రోగ్రామ్ చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యాన్ని, నాసా విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫిలిప్, రామకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



### పుట్టపర్తిలో కార్డెన్ సర్చ్ నిర్వహించిన పోలీసులు..

# ఇతర ప్రాంతాలనుంచి వచ్చే వారిపై ప్రత్యేక నిఘా...

## ఎస్పీ సతీష్ కుమార్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలోని పెద్ద బజార్, సాయి నగర్, చిత్రావతి, ప్రశాంతి గ్రామంతో పాటు కర్ణాటక నాగేపల్లి గ్రామంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆరున్నర గంటలకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ 250 మంది పోలీసు సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ చేపట్టారు. 5 డీఎస్పీలు,15. సీఐలు,25, మంది ఎస్సైలు, మొత్తం 250 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్న కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఐదు కాలనీలలో నిర్వహించారు. శ్రీ సత్య సాయి జయంతి వేడుకల వేళ ఇతర ప్రాంతాల నుంచి బయట వారు ఎవరైనా వచ్చారా, విదేశీయుల వివరాలతో పాటు రౌడీ షీటర్లు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల ఇళ్లను పరిశీలించారు. నెంబర్ ప్లేట్లు, రికార్డులు లేని 50 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. రౌడీ షీటర్లకు హెచ్చరికలు జారీ చేసిన అనంతరం ఎస్పీ సతీష్ కుమార్ ప్రజలకు నేరాలపై అవగాహన కల్పించారు. సత్యసాయి జయంతి వేడుకలకు వివిధ దేశాలు, రాష్ట్రాలు ,ప్రాంతాల నుండి తరలి వచ్చే వారిపై నిఘా ఉంచాలని, అనుమానిత వ్యక్తులు తిరిగితే తక్షణమే పోలీసులకు సమాచారం అందివ్వాలని ఎ సూచించారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు పకడ్బందీ సోదాలు కొనసాగుతాయని, అందులో భాగంగా పుట్టపర్తిలో బాబా జయంతి వేడుకలు సందర్భంగా కార్డెన్ సెర్చ్ చేపట్టడం జరిగిందన్నారు. పట్టణంలో రెండు మూడు రోజుల పాటు ప్రత్యేకంగా తనిఖీలు కొనసాగిస్తామన్నారు. డ్రోన్ కెమెరాలు,బాడీ వోర్న్ కెమెరాలు,మొబైల్ స్కానింగ్ డివైసెస్, ఫింగర్ ప్రింట్ స్కానర్లు వినియోగించాలని తెలిపారు.పాత నేరస్తుల వివరాలను సేకరించి రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు కలిగిన వ్యక్తులను గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చారు. పుట్టపర్తి పట్టణం చుట్టుపక్కల ప్రాంతాలలోని లాడ్జిలలో బస చేసే ప్రతి ఒక్కరి వివరాలు లాడ్జి ఓనర్లు సేకరించుకొని అద్దెకు ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ప్రజలు కూడా పోలీసులకు అన్ని విధాలుగా సహకరించాలని సత్యసాయి జయంతి వేడుకలను విజయవంతం చేసే విధంగా కృషి చేయాలన్నారు. రాత్రి సమయాల్లో తాగి గొడవలు, అల్లర్లు చేసే వారిపై కొత్త రౌడీ షీట్లు తెరవబడతాయని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్లు, రికార్డులు లేని వాహనాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఉంచి పరిశీలన జరుగుతోందని,సరైన రికార్డులు చూపని వారిపై 102 CrPC ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరింత కఠినంగా అమలు చేస్తామని ఎస్పీ తెలిపారు. పోలీసుల విధులకు, ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రతి ఏరియాల్లో సోదాలు కొనసాగుతాయని, నేరాలు, రౌడీయిజం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు,డీఎస్పీ లు విజయ్ కుమార్ నర్సింగప్ప, శివన్నారాయణ స్వామి హేమంత్ కుమార్, మహేష్, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు, ఆర్ఐ లు వలి, మహేష్, రవికుమార్, సీఐలు ఎస్ఐలు సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలు పాల్గొన్నారు.

# చివరి సోమవారం నాడు ఏడు శిరస్సులనాగేంద్రునికి ప్రత్యేక పూజలు....

**ఆలయంలో రుద్రాభిషేకం..**

**ప్రతి ఒక్కరూ పాల్గొనాలి : ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్.**



**లేపాక్షి మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయంలో ఎన్నడూ లేనివిధంగా పురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ రమానందన్ కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు అందులో భాగంగానే చివరి రోజున ఈనెల 17 వ తేదీన లేపాక్షి ఆలయంలో ఏడు శిరస్సుల నాగేంద్రునికి లోక కళ్యానార్థం మహన్యాస పారాయణం, పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటలకు మంగళ హారతి కార్యక్రమం ఉంటుందన్నారు వచ్చిన భక్తాదులకు , యాత్రికులకు ఎమ్మెల్యే బాలయ్య ఆశీస్సులతో అన్నదానం కూడా నిర్వహించినామన్నారు.. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తాదులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

# జమ్మానిపల్లి ఎంపీపీ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం..



**మడకశిర రూరల్ న్యూస్:** భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14న దేశవ్యాప్తంగా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా..సత్యసాయి జిల్లా మడకశిర మండలం గౌడనహళ్లి, గ్రామ పంచాయితీలోని జమ్మానిపల్లి, ఎంపీపీ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి బాలల దినోత్సవాన్ని జరుపుకుని విద్యార్థిని విద్యార్థులకు స్వీట్ లు పంచారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, శశాంక్,విద్యా కమిటీ చైర్మన్, నారాయణ అంగన్వాడీ టీచర్ ఈశ్వరమ్మ,పూర్వ విద్యార్థులు గంగాధర్,అశోక్,మురళిబాబు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మహాలక్ష్మి దేవి కుంబాభిషేకం, దీపోత్సవ వేడుకలు



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బసవనపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ మహాలక్ష్మి దేవి కుంభాభిషేకం మరియు దీపోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి కార్తీకమాసం కుంబాభిషేకాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటి నుండి మహిళలు పూన కుంభాలతో మేళ తాళాల మధ్య ఊరేగింపుగా దేవాలయము వద్దకు విచ్చేసినారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారికి పూర్ణకుంభాలతో స్నానం ఆచరించి అమ్మవారికి అభి అభిషేకం మరియు విశేష పూలతో అలంకరించి పూజ కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో దీపోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు తప్పే స్వామి, సుధాకర్, రంగనాథ్ కుటుంబీకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన యజమానులు రంగధామప్ప, చామరాజు, చిక్కరంగప్ప, రంగస్వామి, రంగారెడ్డి, మల్లికార్జున, కమిటీ సభ్యులు పరమేశ్వరప్ప, రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులతోపాటు భక్తులు అత్యధిక సంఖ్యలో అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# ఇమామ్, మౌజన్‌లకు రూ.90 కోట్ల గౌరవ వేతనం మంజూరు పై ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు

## రాష్ట్ర స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను



**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మసీదు ల్లోని ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం రూ 90 కోట్లు విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం మీడియా తో పర్వీన్ భాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లింలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని, అలాగే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ గా అమలవుతున్నాయని పేర్కొన్నారు. వృద్ధులకు 4000 పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇలా చెప్పిన హామీలని అమలు చేశారని పేర్కొన్నారు. అలాగే కదిరి పట్టణంలో 6 నుంచి 10వ తరగతి వరకు చదివే ముస్లిం విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముస్లిం మైనార్టీ విద్యార్థులు విద్యా అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ముస్లిం మైనార్టీలు వివాహాల కోసం షాదీ మహాల్ ఏర్పాటు చేశారని, ఉర్దూ ను రెండో భాష గా అమలు చేస్తున్నారని కొనియాడారు. ముస్లింలు సంక్షేమానికి వారు అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తాందన్నారు. బిజెపి పార్టీతో పొత్తు పెట్టుకుని ఉన్నా కూడా ముస్లింలు సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని వివరించారు.ముస్లింల సంక్షేమానికికృషి చేసే పార్టీ టిడిపి నేనని పేర్కొన్నారు.

# నేటి బాలలే... రేపటి సమాజ నిర్దేశకులు

**- సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు**





**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నేటి బాలలే... రేపటి దేశ అభివృద్ధి, సమాజ మార్గ నిర్దేశకులని సెయింట్ ఆన్స్ పాఠశాలల ప్రిన్సిపల్ సెల్వ మేరీ సిస్టర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవ ను శుక్రవారం అనంతపురం రూరల్ మండలం కళ్యాణదుర్గం రోడ్డు పిలిగుండ్ల కాలనీ లో ఉన్న సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.తొలుత దివంగత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి.. పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సహిస్తూ బహుమతి ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులకు ఆట పోటీలు, వ్యాసాలు నిర్వహించి... ఉత్తమ స్థానంలో ఉన్న విద్యార్థులకు బహుమతులను ప్రిన్సిపల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవ విశిష్టత గురించి ప్రిన్సిపాల్ సిస్టర్ సెల్వా మేరి మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ... చిన్న పిల్లలంటే ఎంతో.. ఇష్టమని.. ఆయన జయంతి రోజునే.. బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. బాలలందరూ చిన్న వయసు నుంచి ... మంచి విలువలను అలవర్చుకొని... ఉన్నతంగా అభివృద్ధి చెందడానికి మార్గాలను అన్వేషించుకోవాలని విద్యార్థులకు తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వేషధారణలతో ,నృత్యాలతో ,ఉపన్యాసాలతో ,విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సచివాలయంలో వరుస చోరీలు

## - కంప్యూటర్ వస్తువులు దోచుకెళ్లిన దుండగులు



**హిందూపురం మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలోని మేలాపురం క్రాస్ లో ఉన్న ప్రభుత్వ సచివాలయంలోకి రాత్రి వేళలో గుర్తుతెలియని దుండగులు చొరబడి కంప్యూటర్ వస్తువులు దోచుకెళ్లిన సంఘటన వెలుగు చూసింది.ఈ సందర్భంగా మేలాపురం క్రాస్ లో ప్రభుత్వ భవనం పై భాగం లో 31,32,33 వార్డ్ ల సచివాలయాలు ఏర్పాటు చేశారు. 3 సచివాలయాల సిబ్బంది అక్కడే విధులు నిర్వహిస్తున్నారు. అయితే 2 రోజుల క్రితం గుర్తుతెలియని దుండగులు తలుపులు పగలగొట్టి లోపలికి చొరబడి కంప్యూటర్ కు సంబంధించిన రెండు బ్యాటరీలు, మానిటర్ దోచుకెళ్లారు. ఇదే విధంగా గత నెల క్రితం రాత్రి వేళలో అదే సచివాలయంలోకి గుర్తుతెలియని దుండగులు చొరబడి ఆధార్ కార్డ్ అప్డేట్ సంబంధించిన బ్యాటరీ చోరీ కి గురైంది.ఇలా ఒకే సచివాలయంలో వరుస చోరీలు జరుగుతుండడంతో సిబ్బంది భయాందోళన గురవుతున్నారు.రెండు మార్లు జరిగిన దొంగ తనం సంబంధించి దాదాపు రూ.70 వేల ఆస్తి నష్టం వాటిల్లినట్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సిబ్బంది ఫిర్యాదు చేశారు. ఇదే విధంగా మున్సిపల్ కమిషనర్ దృష్టి కి కూడా తీసుకెళ్లినట్లు సిబ్బంది తెలిపారు.

# గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి

## గ్రంథాలయ అధికారిని శకుంతల బాయి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** గ్రంథాలయ 58వ వారోత్సవాలను విజ యవంతం చేయాలని నల్లమాడ గ్రంథాలయ అధికారిని శకుంతల బాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భం గా పలు కార్యక్ర మాలను నిర్వ హించడం జరుగు తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టడం జరిగిం దన్నారు. 15 న పుస్తక ప్రదర్శన, పుస్తకాల చదవడంపై అవగా హన 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల స్మరించడం, 17న కవి సమ్మేళన సెమినార్, రచయితల, సందే శాలు, 18న విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, చిత్రలేఖనం, క్విజ్, క్రీడా పోటీలు, 19న మహిళలకు వివిధ అంశాల పైన పోటీలు. 20న డిజిటల్ గ్రంథా లయాల పై విద్యా ర్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ అవ కాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తాం

**ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా**
**చెన్నేకొత్తపల్లి ప్రజా దర్బార్ లో సమస్యల వెల్లువ**
**డ్వాక్రా మహిళల సొమ్ము కాజేసిన వ్యక్తి నుంచి డబ్బు రాబట్టాలన్న సునీత**



**చెన్నైకొత్త పల్లి :మేజర్ న్యూస్** ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి విజ్ఞప్తికి పరిష్కారం చూపిస్తామని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. చెన్నేకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇందులో ఎక్కువగా భూ సమస్యలు, పింఛన్లు, ఇంటి పట్టాలు ఇవ్వాలని, కనకదాస విగ్రహ ప్రతిష్టకోసం, గీతా మందిరం కోసం స్థలం కేటాయించాలని విజ్ఞప్తులు వచ్చాయి. ప్రజల నుంచి విజ్ఞప్తులు తీసుకుంటూ.. వారి సమస్యలను ఓపిగ్గా విన్నారు. ఇందులో ముఖ్యంగా చెన్నేకొత్తపల్లి మండలం ప్రసన్నాయపేటకు చెందిన కృష్ణారెడ్డి మహిళా సంఘాలను మోసం చేసి 33లక్షలు కాజేసిన సంఘటన మీద ఫిర్యాదు అందింది. మహిళా సంఘాల సభ్యులు కన్నీరు పెట్టుకుంటూ తమ సమస్యను చెప్పుకున్నారు. మహిళలు ఎంతో కష్టపడి రుణాలు చెల్లించేందుకు డబ్బు ఇస్తే.. ఇలా బ్యాంక్ కు చెల్లించకుండా కృష్ణారెడ్డి అనే వ్యక్తి.. మోసం చేయడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణారెడ్డి ఎక్కడున్న వెంటనే అరెస్ట్ చేయాలని.. మహిళలకు ఇవ్వాల్సిన డబ్బును రికవరీ చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. మరోవైపు మండలంలో ఎక్కువగా భూ సమస్యలు వస్తున్నాయని.. ఆన్ లైన్ లో యజమానికి తెలియకుండా ఎలా పేర్లు మారుస్తారని నిలదీశారు. అర్హత ఉన్న వ్యక్తి అర్జీని రెవెన్యూ అధికారులు పరిశీలించి న్యాయం చేయాలన్నారు. పింఛన్లు, ఇంటి పట్టాలు త్వరలోనే అందజేస్తామన్నారు. మండల కేంద్రంలో భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపనకు, గీతా మందరం నిర్మాణానికి స్థలం మంజూరు చేస్తామన్నారు. నరసింగరాయుని పల్లి గ్రామం నుంచి ఓబులంపల్లి మెయిన్ రోడ్డు వరకు రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం త్వరలోనే చేపడుతామన్నారు. బసంపల్లి వెళ్లేదారిలో మట్టి రోడ్డు నిర్మాణం అలాగే గ్రామంలో స్మశాన వాటికకు స్థలం మంజూరు చేస్తామన్నారు. ఇక్కడ వచ్చిన ప్రతి అర్జీకి నిర్దిష్ట సమయంలోనే పరిష్కారం చూపించాలన్నారు. ఒక వేళ సమస్య పరిష్కారం కాకపోతే.. అందుకు గల కారణాలు కూడా తెలియజేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# ధర్మవరంలో "ప్రజా దర్బార్"

**ప్రజల నుంచి వినతుల స్వీకరణ, నమోదు.**




ధర్మవరం, రూరల్ మేజర్ న్యూస్ ధర్మవరం నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, శుక్రవారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో "ప్రజా దర్బార్" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు, వినతులు, అభ్యర్థనలను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ "ప్రజలు సమర్పించిన అన్ని వినతులను మేము వెంటనే ఆన్లైన్ (Public Grievance Redressal System) లో నమోదు చేసి అప్లోడ్ చేశాం. ప్రతి అభ్యర్థికి వారి ఫిర్యాదు నమోదు అయినట్లు రిసిప్ట్‌ను కూడా అందించాం. ప్రజల సమస్యలు ప్రభుత్వానికి వేగంగా, పారదర్శకంగా చేరేలా ఇది అత్యంత సమర్థవంతమైన విధానం" అని స్పష్టం చేశారు. అదేవిధంగా "మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ విశాఖపట్నంలో అధికార కార్యక్రమాల్లో పాల్గొంటుండటంతో ఈ ధర్మవరంలో జరిగే ప్రజా దర్బార్‌కు హాజరు కావడం సాధ్యం కాలేదు. అయితే ప్రజలు సమర్పించిన అన్ని వినతులను మేము అధికారికంగా సేకరించి, సంబంధిత వివరాలతో కలిసి మంత్రి కి పంపించబడతాయి. ప్రతి సమస్యపై మంత్రి వ్యక్తిగతంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకునేలా మా తరఫున పూర్తి సమన్వయం జరుగుతుంది" అని పేర్కొన్నారు.

# ఈ - పంట నమోదు వివరాలను రైతులు సరిచూసుకోండి

**-వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఈ - పంట నమోదు వివరాలను రైతులు సరిచూసుకోండి అని మండల వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో రైతులకు తెలియజేశారు. మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్ 2025 కు సంబంధించి ఈ - పంట నమోదు ప్రక్రియ పూర్తయిందని నేటి నుండి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఈ - పంట నమోదు వివరాలను ప్రదర్శిస్తామని ఏవైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు వాటి వివరాలను మూడు రోజుల్లో సరి చేస్తామని రైతులకు సూచించారు.

# ఆర్టీసీ ఉద్యోగి మృతి

**సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం ఆర్టీసీ డిపోలో రమణ కుమార్ అనే ఉద్యోగి గుండెపోటుతో మృతి చెందడం ఎంతో బాధాకరమని తెలుపుతూ స్వయంగా వారి ఇంటికి వెళ్లి తన సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఆయన పార్టీవ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# గంగమ్మ విగ్రహ ప్రతిష్ట

**పూజల్లో ఎంపీ పార్థసారథి**



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని రాగి మేకలపల్లి గ్రామంలో పవిత్ర కార్తీక మాసంలో జరుగుతున్న గంగమ్మ గుడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు ని ర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మరువపల్లికి ఎంపీ పార్థసారధి చేరుకోగానే మండల టిడిపి నాయకులు బోర్ వెల్ అశ్వర్థ రెడ్డి, కొత్తపల్లి దేవా నరసింహులు, మరువపల్లి వెంకట రంగారెడ్డి, నిలకంఠరెడ్డి నరేంద్ర రాయల్, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, వడల చంద్రశేఖర్ రెడ్డి, కార్తీక్ తదితరులు పెద్ద ఎత్తున బాణాసంచా పేలుచుతూ గజమాలతో సన్మానిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో వెంకట రంగారెడ్డి నివాసంలో ఆయన తేనేటి విందులో పాల్గొన్నారు. అనంతరం రాగి మేకలపల్లి చేరుకుని గంగమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ఆలయ శిలాఫలకాన్ని ప్రారంభించి, ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆలయ ప్రహరీ నిర్మాణానికి ఎంపీ నిధులను కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో గుంటిపల్లి ఈశ్వరయ్య, గంగంపల్లి నరసింహులు, జిలాన్, రవీంద్రారెడ్డి, కమ్మవారిపల్లి బాలకృష్ణ, రెడ్డి చెరువు కట్ట మోహన్, జెకె జగన్, టైలర్ లక్ష్మీనరసింహాలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి పిల్లలే.. రేపటి దేశ భవిష్యత్తు

**చిన్నప్పటి నుంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి**
**గ్రంథాలయ వారోత్సవాలు-బాలల దినోత్సవం సందర్భంగా పరిటాల సునీత**



చెన్నైకొత్త పల్లి :మేజర్ న్యూస్నేటి పిల్లలే.. రేపటి రోజు మన దేశానికి భవిష్యత్తుగా మారుతారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా చిన్నారులతో కలిసి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయాల విశిష్టత గురించి చిన్నారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, ప్రతి గ్రామంలోనూ గుడిలాగా బడి, గ్రంథాలయాలు ఉండాలన్నారు. ఇప్పటికే 25లక్షల రూపాయల నిధులతో చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో గ్రంథాలయ భవనాన్ని నిర్మించామన్నారు. ఇంకా అవసరమైన వసతులను సమకూరుస్తామని.. ప్రతి మండలంలోనూ గ్రంథాలయం ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. కుటుంబంలో పరిస్థితులు ఎలా ఉన్నా.. పిల్లలు బయటకు వస్తే ఎంతో ఆహ్లాదంగా గడుపుతారన్నారు. పసి వయసులో వారికి ఎలాంటి బాధలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. వారిని ఉన్నతంగా తీర్చిదిద్దితే.. దేశానికి వారు భవిష్యత్ అవుతారని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు.

# గ్రంథాలయ ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి..

**ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు..**



**రామగిరి మేజర్ న్యూస్:** గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకోవాలి అని రామగిరి గ్రంథాలయ అధికారి పేర్కొన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా గ్రంథాలయ కేంద్రంలో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ముందుగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయాల విశిష్టత గూర్చి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. గ్రంథాలయ వారోత్సవాలు నేటి నుంచి ఈ నెల 20 తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహిస్తామని ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ ఆంజనేయులు, వెటర్నరీ డాక్టర్ స్వర్ణలత, కేజీబీవీ వైస్ ప్రిన్సిపల్ ఎన్ కవిత, రామంజి తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి సేవ చేయడం అలవర్చుకోవాలి..

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు.**
**హెడ్మాస్టర్ రామ క్రిష్టప్ప.**




ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్ దేశానికి సేవ చేయడం విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు, హెడ్మాస్టర్ రామకృష్ణప్ప తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం బాలల దినోత్సవ ప్రాధాన్యత గూర్చి వారు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి నాగేంద్ర, కోశాధికారి వెంకటేష్ కుమార్, లైన్స్ క్లబ్ వ్యవస్థాపకులు వెంకటస్వామి, సీనియర్ లైన్స్ క్లబ్ సభ్యులు మెటుకులకుల్లాయప్ప, గోశే రాధాకృష్ణ, సాగా సురేష్, రాజీవ్ నేత తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బీసీ కాలనీ వద్ద ఉన్న మసీదుకు ఎంపీ నిధులు రూ. 6.50లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ముస్లింలు ఆయనకు ఘనంగా సన్మానించి సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా చిన్నమంత్తూరు గ్రామంలో ఆంజనేయస్వామి దేవస్థానం దగ్గర ఎంపీ నిధులు రూ. 10లక్షలతో కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎంపీ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో శశి భూషణ్, మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, లీలావతి, నరసింహులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** తనకల్లు, నల్లచెరువు మండలాలకు చెందిన నాలుగు క్లస్టర్ల విద్యార్థులతో బాలల దినోత్సవాన్ని ఆర్డిటి ఆధ్వర్యంలో శుక్రవారం నల్లచెరువు ఆర్డిటి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రీజినల్ డైరెక్టర్ రఘురాం సారథ్యంలోని ఈ కార్యక్రమంలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల భాగంగా ముందుగా బాలల దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనం తరం నిర్వహించిన ఆర్ట్ ఫెస్టివల్‌లో తనకల్లు%-%నల్లచెరువు మండలాలకు చెందిన 14 పాఠశాలల నుంచి వచ్చిన 35 మంది బాల, బాలికలు పాల్గొన్నారు. రంగోలి, ఆర్ట్ పెయింటింగ్, బంకమట్టి బొమ్మల తయారీ, హ్యాండ్ రైటింగ్, పేపర్ కటింగ్ వంటి విభాగాలలో పోటీలను ఏరియా టీమ్ లీడర్ సుకన్య సమర్థంగా నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన తనకల్లు మండలానికి చెందిన తులసీ నాథ్, తేజస్, ఉమాదేవి, వైష్ణవి, రోహిత, రెడ్డి శేఖర్ అనే ఆరుగురు విద్యార్థులకు బహుమతులను రీజినల్ డైరెక్టర్ రఘురాం, ఏరియా ప్రోగ్రాం



కోఆర్డినేటర్ రమేష్ బాబు, ఏరియా టీమ్ లీడర్ సుకన్యల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సి.ఓ నారాయణ స్వామి, జనార్ధన, కుషీద, జయరామప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు. పిల్లల సృజనాత్మకత, ప్రతిభను వెలుగులోకి తెచ్చే కార్యక్రమాలను మరింతగా ప్రోత్సహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** న్యాయ విజ్ఞాన సదస్సు, మండల న్యాయ సేవా సమితి హిందూపురం వారి ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి బా లల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ధర్మపురం లో ఉన్న దుర్గాబాయి దేశ్ముఖ్ మునిసిపల్ పాఠశాల నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ డిస్టిక్ జడ్జి కంపెల్ల శైలజ మునిసిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలందరూ జోహార్ లాల్ నెహ్రూను చాచా అని పిలిచేవారని, జవహర్ లాల్ నెహ్రూ కి చిన్నపిల్లలు, రోజాపూలు అంటే ఎంత ఇష్టమని అందుకే ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, పండిట్ జవహర్లాల్ నెహ్రూ పిల్లలను దేశ భవిష్యత్తు నిర్మాణ సైనికులుగా భావించేవారని తెలియజేశారు. అనంతరం ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు గంగప్ప, ప్రసన్నలక్ష్మి, న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, రవిచంద్ర, మురళి, నవేరా, పాఠశాల హెచ్ఎం సూర్యనారాయణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన బాల్యం వ్యక్తి సమగ్రాభివృద్ధిలో కీలకం



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని జవ హర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్క రించు కొని శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. అచ్చామియాపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కట్టుబడి గౌస్ లాజమ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాత లువారి బంగారు భవిష్యత్తు కోసం మనమంతా కలిసి పనిచేద్దాం, భావితరాల భవిష్యత్తే లక్ష్యంగా కలసికట్టుగా అందరూ కృషి చేద్దాం అని తెలిపారు. చిన్నారులే దేశానికి వెలకట్టలేని ఆస్థి తల్లిదండ్రుల ఆశలకు ప్రతిరూపాలు వారు. ఆ చిన్నారులకు మనం ఇవ్వగలిగే గొప్ప బహుమతి చదువు ఒక్కటేనని అని తెలిపారు.

## ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాల యంలో 58 వ వార్షికోత్సవాన్ని గ్రంథాలయ అధికారి ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఇందిరా కాలనీ ఉపాధ్యాయులు శివరామ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయంలోని వక్తలు ప్రచురించిన పూర్వకాలం నుండి వివిధ ముఖ్యాంశాలను చదివి, ఆ విషయాలను పదిమందికి బోధించాలని సూచిం చారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయంకు వచ్చి పురాతన పాఠకులను సందర్శించాలని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పాఠకులు విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయశాఖ వారోత్సవాలు.

- హాజరైన ఎంఈఓ భాస్కర్, అధికారి సత్యంబాబు.



**మడకశిర,మేజర్ న్యూస్:** జిల్లా శాఖ గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలో ఉన్న శాఖా గ్రంథాలయంలో శుక్రవారం అధికారి సత్యంబాబు ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలను అదేవిధంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ భాస్కర్ మాట్లాడుతూ, భారతదేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు న గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గ్రంథాలయాలు విద్యా భాండాగారని ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని సందర్శించి, విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని ఆయన తెలిపారు. అనంతరం గ్రంథాలయ అధికారి సత్యం బాబు వందనసమర్పణతో ఈసమావేశం ముగించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, పాఠకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నూతన హెల్త్ కార్డు పొందిన కదిరి డిపో మాజీ ఎడిసి



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :** ఏపిఎస్ ఆర్టీసీ ఉద్యో గులకు నూతనంగా ప్రవేశపెట్టిన పెన్షనర్ల ప్రభుత్వ హెల్త్ కార్డును శుక్రవారం మాజీ ఎడిసి ఎస్.ఎం.డి అలీ తీసుకోవడం. ఇందు కుగాను ఏకమొత్తంగా రూ.38,572 లు ప్రభుత్వానికి జమ చేశారు. రిటైర్డు ఉద్యోగికి, భార్యకు ఏపిఎస్ ఆర్టీసీ ఆసు పత్రులలో ఉచిత వైద్యం, మందులతో పాటు కార్పోరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందించనున్నారు. రిటైర్డు ఉద్యోగులకు ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, మేనేజింగ్ డైరెక్టరు ద్వారకా తిరుమల రావు, రవాణా శాఖ మంత్రి మండ్లిపల్లి రాం ప్రసాద్ రెడ్డి లకు కదిరి డిపో రిటైర్డు ఉద్యో గుల సంఘము హరిమోహన్, బాష, సురేంద్ర రెడ్డి, నరశింగరావులు కృతజ్ఞతలు తెలిపారు.

## తప్పిన పెను ప్రమాదం



**సోమందేపల్లి, మెజర్ న్యూస్ :** ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. శుక్రవారం పెనుగొండ మండలం లోని కియా కంపెనీ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. అనంతపురం వైపు నుండి హిందూపురానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ముందు వెళ్తున్న కంటైనర్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 9 మంది ప్రయాణికులు స్వల్పంగా గాయ పడడం జరిగింది. స్వల్ప ప్రమాదం జరగడంతో బస్సులోని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు లేని పక్షంలో పెద్ద ప్రమాదమే తృటి పెను ప్రమాదమే తప్పిందని పలువురు ప్రయాణికులు పేర్కొన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైసిపి నాయకులు



**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోగల కంచి సముద్రం గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయం పూజల్లో వైసిపి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకుల కు ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కన్వీనర్ నిసార్, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ బషీర్, టిడిపి నాయకులు నాగలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో స్థానిక పాండురంగ నగర్ లో వెలసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయం నుండి స్వామివారి సన్నిధిలో మూలమంత్ర స్వాహకారములతో గణపతిహోమం, మరియు నవగ్రహ, మృత్యుంజయ, ఆంజనేయ, సుబ్రమణ్య, నవగ్రహ, అయ్యప్ప స్వామి వార్లకు హోమములను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మూలవిరాట్ శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహమునకు పంచామృత, అష్టద్రవ్యములతో అభిషేకములు తదనంతరం గంధపు అలంకరణతో అలంకరించి మహమంగళ హారతి అనంతరం తీర్థ అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ మరియు బీజేపీ సీనియర్ నాయకులు మేడం వరప్రసాద్, వి శంకర్, దేవాలయ అధ్యక్షులు ఏం బి బాలచంద్ర, కట్టా రమేష్, గురుస్వాములు రాఘవేంద్ర శర్మ, ప్లేట్ల వెంకటేష్, బి జి తిరుమలేష్, కిరికెర గురుస్వామి ఠాగూర్ గురుస్వామి, ఆర్కెస్ట్రా రాజు, విజయ్ కుమార్, మానెంపల్లి నగేష్, శంకర్, డిపి సత్యనారాయణ, అనిల్, రాఘవేంద్ర, లక్ష్మీనారాయణ, కె జి వెంకటేష్ బాబు, దినేష్, భాను, అజిత్, రవిశంకర్, చందన్, వినోద్, అర్చకులు సత్యనారాయణ, అయ్యప్ప మాలధారులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్స వాలు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** చిలమత్తూరు శాఖా గ్రంథాలయంలో ఘనంగా 58వ జాతీ య గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మాజీ ప్రధానమంత్రి నెహ్రూ జయంతి, పిల్లల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియా డడం జరిగింది .ఈ సందర్భంగా విద్యా ర్థులకు తొలి ప్రధానిగా ఆయన చేసిన సేవలు వివరించడం జరిగింది. నేటి పిల్లలే రేపటి దేశానికి నిజమైన శక్తి స్వరూపాలని కొనియా డారు. చివరగా పిల్లలతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించారు. జన గణ మన జాతీయ గీతాలాప నతో కార్యక్రమం ముగించడమైనది. విద్యార్థినీ, విద్యార్థు లకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండిట్ శేషాచలం హర్షవర్ధన్ రెడ్డి, మోహన్ రెడ్డి, గ్రంథాలయ అధికారి ఆర్. మల్లికార్జున, ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు,గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన ఏజెన్సీ పై చర్యలు తీసుకోండి.

### తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన

**గుడిబండ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పరిశుభ్రమైన భోజనం పెట్టడం లేదని అన్నం సంబరం రసం లో పురుగులతో కూడిన భోజనం వడ్డిస్తున్నారని విద్యార్థులు తాసిల్దార్ శ్రీధర్ కు వినతిపత్రం ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, వంట చేస్తున్న వారితో పలుసార్లు శుభ్రంగా చేయండని చెప్పిన వినకుండా పురుగులతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అలాగే వడ్డిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ ఉన్నత అధికారులు ఏజెన్సీ వారిపైన చర్యలు తీసుకుని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహశీల్దార్ కు వినత పత్రం ద్వారా విన్నవించారు.

## క్రీడా దుస్తులు అందించిన సర్పంచ్ ఆదినారాయణ



**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లేపాక్షి లోని నీలం సంజీవరెడ్డి ఓరియంటల్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా సర్పంచ్ ఆదినారాయణ విద్యార్థులకు క్రీడా దుస్తులను అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు, ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన క్రీడా పోటీలలో ఓరియంటల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలకు ఎంపిక కావడం విశేషమని తెలిపారు ప్రతి ఒక్క విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆయన ఆకాంక్షించారు రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు, అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు వివి గిరి, తెలుగు పండిట్ శ్రీదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవేంద్ర, శివ సర్పంచ్ ను సన్మానించడం జరిగింది.

**అనునిత్యం ఏదో ఒక సంఘటన**
**అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని నెట్టుకొస్తున్న రోగులు**
**ఆందోళన బాట పట్టిన శానిటరీ వర్కర్లు**
**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

# ఆసుపత్రిలో అలజడి..



**అనంతపురం, మేజర్ న్యూస్,**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అనునిత్యం అద్వాన్నమైన సంఘటనలకు కేంద్ర బిందువుగా మారింది. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సదరు అధికారి ఆసుపత్రిలో వ్యవహారాలను పూర్తిగా గాలికి వదిలేసి వ్యవహరిస్తున్న తీరుతో ఆసుపత్రి వ్యవహారం ప్రశ్నార్థకంగా మారింది అంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు నిదర్శనంగా ఇటీవల హౌస్ సర్జన్ వైద్యురాలిపై ఓ అగంతకుడు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు, ఆ ఘటన మరువకముందే ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆసుపత్రి ప్రాంగణంలోని ఆక్సిజన్ పైప్ లైన్ ను కట్ చేసేందుకు ప్రయత్నించాడు. అదేవిధంగా నిన్నకాకమున్న ఏకంగా విద్యుత్ కేబుల్ వైర్లను కట్ చేసి అలజడి సృష్టించారు. ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సానిటరీ వర్కర్లు ఆందోళన బాట పట్టిన నేపథ్యంలో ప్రభుత్వ సర్వేజన ఆసుపత్రి నిత్యం అలజడి ఆందోళనలకు నిలయంగా మారింది.

**శుక్రవారం భయం భయం..**

తెల్లవారితే చాలు ఆసుపత్రిలో ఏ విషయం బయటకి వస్తుందో అంటూ అక్కడి రోగులు అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని గడవాల్సిన పరిస్థితి నెలకొంది. ఆసుపత్రిలోని అధికారులు పూర్తిగా పర్యవేక్షణను ఒకవైపు గాలికి వదిలేయడం మరోవైపు ఎదురవుతున్న అనేక అలజడులు ఆందోళనలను పరిష్కరించే దిశగా అడుగులు వేయడం లేదు. వారు కేవలం తమ ఏసీ గదులకు పరిమితం కావడంతో ఆసుపత్రి వ్యవహారాలు పూర్తిగా గాలికి వదిలేశారు అంటూ విమర్శిస్తున్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించి జరుగుతున్న అంశాలను సరిదిద్దే ప్రయత్నం కూడా చేయడం లేదంటూ విమర్శిస్తున్నారు. శుక్రవారం ఉదయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో నూతన కాంట్రాక్టర్ శానిటరీ వర్కర్ల మధ్య మాటల యుద్ధం వాదులాడుకునే వరకు వెళ్ళింది. ఆసుపత్రిని నమ్ముకుని ఉన్న తమను అర్ధాంతరంగా తీసివేయడం ఏమిటంటే వారు ప్రశ్నించడం నేపథ్యంలో ప్రస్తుతం ఈ అలజడి కొనసాగుతోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారంపై అసలు ఎవరు పరిష్కరిస్తారు అనే దిశగా అక్కడి రోగులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

**భారీగా మొహరించిన పోలీసులు**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న తంతు వ్యవహారంపై సమాచారం తెలుసుకున్న టూ టౌన్ పోలీసులు పెద్ద ఎత్తున శుక్రవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రి అంటేనే ఆందోళనకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. ఎప్పుడు ఏమి జరుగుతుందో అని భయం భయంగా గడిపే పరిస్థితి కనిపిస్తోంది. మొద్దు నిద్రను వీడకుండా అధికారులు తమ విలాసవంతమైన జీవితాన్ని గడిపేస్తున్నారు. కానీ ఇక్కడి రోగులు పడుతున్న బాధలను వారు ఏమాత్రం పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరుతో పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారం తీవ్ర దుమారం రేపే పరిస్థితి నెలకొని ఉందని ఆందోళన చెందుతున్నారు. కేవలం తమ నెలవారి జీతానికి పనిచేసే విధంగా కాకుండా ఆసుపత్రి అభివృద్ధికి పాటుపడండి మహాప్రభో అంటూ కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## స్థానిక సంస్థల
# ఎన్నికల్లో స్వీప్ చేయాలి

**- మండల కన్వీనర్ల ప్రమాణ స్వీకారమహొత్సవంలో ఎమ్మెల్యే**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:**రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీని క్లీన్ స్వీప్ చేసి టీడీపీ విజయబావుటా ఎగురవేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండలంలోని 74 ఉడేగోళం మద్దానేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై మండల కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లతో శుక్రవారం ఆయన పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ తో కలిసి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 16 నెలల పాలనలోనే 95 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే అన్నారు. అలాగే తల్లికివందనం పథకం ద్వారా రూ.10వేల కోట్ల రూపాయలను తల్లుల ఖాతాలోకి వేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకవైపు సంక్షేమం, మరోవైపు రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కావున స్థానిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు డిపాజిట్ కూడా దక్కకుండా పార్టీ నాయకులు శక్తివంచన లేకుండా పాటుపడాలన్నారు. అంతకుముందు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి ఉడేగోళం వరకు పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన బైక్ ర్యాలీ లో వారు పాల్గొన్నారు.

**ప్రమాణ స్వీకారం:**

నూతనంగా ఎన్నుకోబడిన పట్టణ, మండల కన్వీనర్లతో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ లు ప్రమాణస్వీకారం చేయించారు. ఇందులో రాయదుర్గం పట్టణ టీడీపీ అధ్యక్షులుగా బండి క్రిష్ణమూర్తి (బండి చిన్న), గుమ్మగట్ట మండల కన్వీనర్ గా కాలవ సన్నన్న, డి.హీరేహాళ్ మండల కన్వీనర్ గా పాటిల్ మోహన్ రెడ్డి, కణేకల్లు మండల కన్వీనర్ గా ఎ. వన్నారెడ్డి తో పాటు క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లతో వారు ప్రమాణం చేయించారు. కాగా రాయదుర్గం మండలం, బొమ్మనహాళ్ మండలాల కన్వీనర్ల ఎంపిక వాయిదా పడింది. ఈ కార్యక్రమంలో యువనాయకుడు కాలవ భరత్ , మార్కెట్ కమిటీ చేర్మెన్ యు.హనుమంతరెడ్డి, నాయకులు నాగల్లి రాజు, గాజుల వెంకటేశులు, టంకశాల హనుమంతు, పురుషోత్తం, కడ్డిపుడి మాబు , కౌన్సిలర్లు ప్రశాంతి ,పద్మజ , మాజీ కౌన్సిలర్లు బండి భారతి, సంపత్ కుమారి తో పాటు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ మండలాల నుండి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

**తల్లి లాంటి తెలుగుదేశం పార్టీ... కాపాడవలసిన**
**బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉండాలి - ఎమ్మెల్యే సురేంద్రబాబు**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్** : తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు, నేను అండగా ఉంటానని, ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. పట్టణంలోని ప్రజా వేదికలో తెలుగుదేశం జెండా ఎగరవేసి, అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు, అధిష్టానం గుర్తించి, గ్రామ మండల నియోజకవర్గ స్థాయిలో ఎన్నుకొన్న కార్యకర్తలకు ఎమ్మెల్యే సురేంద్ర ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రజా వేదికలు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అభివృద్ధి కోసం దేశాలు తిరిగి లక్షల కోట్లు పెట్టబడును రాష్ట్రానికి తెస్తున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన ప్రతి పార్టీ కార్యకర్తను తెలుగుదేశం పార్టీ గుర్తించి పదవులను అలంకరించిందన్నారు. గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసే పార్టీలకు అతీతంగా, ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి, త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులు గెలుపొందడానికి కృషి చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం 15 సంవత్సరాలుగా అధికారంలో ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు కొనసాగాలని లక్ష్యంతో ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. నియోజకవర్గ ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని, ప్రతి కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలన్నారు. మా కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ప్రజా వేదికల ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. తల్లి లాంటి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడం ప్రతి కార్యకర్తపై ఉందని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ శ్రీనివాస్ యాదవ్, కేక్ యాడ్ చైర్మన్ లక్ష్మీదేవి, మున్సిపాలిటీ ఇంచార్జ్ చైర్మన్ పూజారి తిమ్మప్ప, కన్వీనర్లు ధనుంజయ, శ్రీరాములు, శివన్న, టిఆర్ తిప్పే స్వామి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లపై**
# సంసిద్ధంగా ఉన్నాం..
**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లపై పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం పుట్టపర్తిలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఐఅండ్ పిఆర్ తో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. పుట్టపర్తికి వచ్చే భక్తుల కోసం రైల్వే స్టేషన్ నుండి ప్రశాంతి నిలయం వరకు ఉచిత బస్సులు ఏర్పాటు చేసి రవాణా సేవలు అందిస్తున్నామన్నారు. సమీప ప్రాంతాల నుండి దాదాపు 300 అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, యాత్రికుల రద్దీని బట్టి బస్సుల సంఖ్యను పెంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు.రైల్వేశాఖ ద్వారా 165 స్పెషల్ రైళ్లు నడపనున్నట్టు సమాచారం ఉందన్నారు.ఈ నెల 19 నుండి 23 వరకు ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు సహా అనేక మంది ప్రముఖులు పుట్టపర్తికి వచ్చే అవకాశముందన్నారు.వారి రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలు, ప్రత్యేక రవాణా సౌకర్యాలు సిద్ధం చేశామని తెలిపారు పుట్టపర్తి పరిసర ప్రాంతాలలో రద్దీ తగ్గేందుకు, భద్రత బలోపేతం చేసేందుకు 5 వేల మంది పోలీసులు షిఫ్టుల వారీగా విధుల్లో నియమించారన్నారు. యాత్రికులు ఏదైనా సమాచారానికి లేదా సహాయానికి క్రింది నంబరుకు కాల్ చేయవచ్చునన్నారు.

**1800 233 5598**

శుక్రవారం ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ ను కలెక్టర్ సందర్శించి స్టేషన్ లోపల, వెలుపల ఏర్పాట్లను పరిశీలించారు. తహసిల్దార్ కార్యాలయం నుంచి శిల్పారామంకు వెళ్లే దారిలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ఆర్టీసీ, మున్సిపల్, పంచాయతీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మోదీపై ప్రజల విశ్వాసం బీహార్ విజయానికి సాక్ష్యం

**బీహార్ విజయంతో దేశంలో మరోసారి అభివృద్ధి శకానికి బలం: -హరీష్ బాబు వ్యాఖ్య**

ధర్మవరం, రూరల్ మేజర్ న్యూస్ బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో ధర్మవరం పట్టణంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మహా హర్షోత్సాహాలతో సంబరాలు నిర్వహించారు. ధర్మవరం కాలేజ్ సర్కిల్ నుంచి కళాజ్యోతి సర్కిల్ వరకు భారీ ర్యాలీగా సాగిన ఈ వేడుకల్లో ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం కళాజ్యోతి సర్కిల్ వద్ద బీజేపీ నాయకులు టపాకాయలు పేల్చి, మిఠాయిలు పంచుకొని ఎన్డీఏ విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ "బీహార్ ప్రజలు మరోసారి అభివృద్ధి రాజకీయాలకు ఓటు వేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన అపార విశ్వాసమే ఎన్డీఏ భారీ విజయానికి ప్రధాన కారణం. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు బీజేపీ ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుంది" అని తెలిపారు.అలాగే "దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే ఎన్డీఏ పాలనకు బీహార్ ప్రజలు స్పష్టమైన మద్దతు ప్రకటించారు. ఈ విజయంతో దేశవ్యాప్తంగా అభివృద్ధి శకానికి మరింత బలం చేరింది" అని అన్నారు.బీహార్ ప్రజలకు ధర్మవరం బీజేపీ తరపున,



అలాగే రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తరపున హరీష్ బాబు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, బీజేపీ జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, పోతుకుంట రాజు ,నబి రసూల్ ,జూటూరు వెంకటేష్,నారా కొండయ్య,రసూల్, గిర్రాజు నగేష్, గుండ పుల్లయ్య, నాగభూషణ ఆచారి, శంకర చంద్రశేఖర్, చంద్రమౌళి, ఓం ప్రకాష్ గౌడ్, రాధమ్మ, వరలక్ష్మి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఎన్ సి సి నమోదు కార్యక్రమం

**- ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎన్సిసి లో నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదటి సంవత్సరం చదువుతున్న డిగ్రీ విద్యార్థులకు ఎన్సిసి శారీరిక పరీక్ష-6, ఆంధ్ర ఎన్సిసి కమాండింగ్ ఆఫీసర్ మోనిష్ సుబ్బ ఆదేశాల మేరకు అధికారి ఎస్ఎం బల్బీర్ సింగ్, పి ఐ సిబ్బంది మునీంద్ర, దత్త, సుబేదార్ కైలాస్ బ్యాంకర్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగిందన్నారు. అమ్మాయిలకు ఫిజికల్ టెస్ట్ కు లెఫ్టినెంట్ పావని అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్ జరపడం జరిగిందన్నారు. ఇది ఒక గొప్ప అవకాశం అని యువతలో న్యాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఇది ఒక గొప్ప అవకాశం అనేది తెలిపారు. ఎన్సిసి విద్యార్థులను మంచి జట్టు సమిష్టి కృషి సమయ నిర్వహణ సమస్య పరిష్కార నైపుణ్యానులకు సిద్ధం చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా ధర్మవరం పట్టణంలో కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఎన్సిసి ఉన్న ఏకైక డిగ్రీ కళాశాల మా పాఠశాల అని తెలిపారు.

# ఆర్టీసీ ఉద్యోగి మృతి... సంతాపం తెలిపిన ఆర్టీసీ ఉద్యోగులు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ధర్మవరం ఆర్టీసీ డిపోలో హామర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న దేరంగుల రమణ కుమార్ (55) గుండెపోటుతో మృతి చెందారు. వివరాలకు వెళితే ఈ నెల 13వ తేదీ రాత్రి అనుకోకుండా ఛాతి నొప్పి రావడంతో, పట్టణంలోని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు అందించగా, వైద్యుల సలహాల మేరకు బెంగళూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. సమాచారం అందుకున్న డిపో మేనేజర్ సత్యనారాయణ, ఎంప్లాయిస్ యూనియన్, ఎన్ఎంయు యూనియన్, తదితర యూనియన్ నాయకులు, ఉద్యోగులు, మిత్ర బృందం ఇంటికి చేరుకొని ఘనంగా నివాళులర్పించారు. గత 30 సంవత్సరాలకు పైగా ధర్మవరం ఆర్టీసీ డిపోలో మంచి గుర్తింపు పొందడం జరిగిందని పలువు ఉద్యోగ నాయకులు తెలిపారు. ఇంతటి దుర్వార్త వింటామని తాము కలలో కూడా ఊహించలేదని తెలిపారు. ఇంకను ఏడు సంవత్సరముల సర్వీస్ ఉందని వారు తెలిపారు. మృతులకు భార్య వనజతోపాటు కుమారుడు యశ్వంత్ సాయి కలరు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని తెలిపారు.

## బిజెపి శ్రేణుల సంబరాలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : బీహార్ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమికి బీహార్ ప్రజలు అద్భుతమైన మెజార్టీ ఇచ్చిన సందర్భంగా గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ సంబరాలు జరుపుకొన్నారు. పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద బాణా సంచాల పేల్చి స్వీట్లు పంచడం జరిగింది నాయకులు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశంలో అభివృద్ధి ప్రజల్లో వారి నాయకత్వంపై ప్రజలు ఆకాశిస్తున్నారని బీహార్ బీహార్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మేదర శ్రీనివాసులు, శంకర్ రెడ్డి, పూల గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్ లక్ష్మీదేవి, పార్వతి బాయ్, బాలకృష్ణ, వెంకటాచలం, లక్ష్మీనరసి, కాచర్ల హరీష్, నరేష్, జెకె జగన్ వడలు చంద్రారెడ్డి, కుర్రు ఆంజనేయులు, కొత్తిమీర వెంకటేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు.

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి ప్రధాని భారత దేశంలో రావడం జరిగిందని నీటిపారుదల ప్రాజెక్టు సాధకుడు నాగార్జునసాగర్ శ్రీశైలం ప్రాజెక్టు కూడా వారి కాలములోనివే నని తెలిపారు. నెహ్రూ దేశానికి చేసిన సేవలను వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేశకాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, గణేష్, అనిల్, వెంకటేష్, రామాంజనేయులు, యుగంధర్, దళిత నాయకులు పాల్గొన్నారు.



## నేడు శేషం పల్లి కనకదాసు జయంతిని జయప్రదం చేయండి



**రామగిరి, మేజర్ న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం శేషంపల్లి గ్రామంలో శనివారం జరుగు కురుబల ఆరాధ్య దైవం కనకదాసు 538వ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శేషంపల్లి కురుబ సంఘం నాయకులు తెలిపారు జిల్లా లోని కురుబ బంధువులు జయంతి వేడుకలకు పాల్గొనాలని పిలుపునిచ్చారు శనివారం ఉదయం 9 గంటలకు కనకదాసుకు గ్రామ మహిళలచే కలిచ ఆరాధన కార్యక్రమం ఉంటుందని అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో శంకరయ్య ఆంజనేయులు మారెప్ప పరంధామ రామాంజనేయులు శ్రీరాములు దివాకర్ భాస్కర్ పెద్దన్న రామన్న కురుబ యువత తదితరులు పాల్గొన్నారు.

## రామగిరిలో పంట కోత ప్రయోగం...



రామగిరి మేజర్ న్యూస్: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రామగిరి లో పంట కూత ప్రయోగంలో భాగంగా శుక్రవారం రామగిరి పంచాయితీ హెడ్ క్వార్టర్ లో భరిగి పంటలో పంట కొత్త ప్రయోగం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు గింజలను తూకం వేసి ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ షరీఫ్ , వీహెచ్ఎఎన్ రఘునాథ్ గౌడ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బీహార్‌లో ఎన్డిఏ ఘన విజయం..రొద్దంలో సంబరాలు



**రొద్దం, మేజర్ న్యూస్ :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డిఏ కూటమి ఘన విజయం సాధించడంతో బిజెపి ఆధ్వర్యంలో రొద్దం బస్టాండ్ లో బిజెపి నాయకులు టపాకాయలు పేల్చి, మిఠాయి లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. బీహార్ ప్రజలు మరోసారి అభివృద్ధి రాజకీయాలకు ఓటు వేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపైన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పైన బీహార్ ప్రజలు ఉంచిన అపార విశ్వాసమే ఈ భారీ విజయానికి కారణం అని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు బీజేపీ ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని, ఎన్డిఏ ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తున్నాది అని బిజెపి జిల్లా కార్యదర్శి నీరుగంటి వేణుగోపాల్ స్పష్టం చేశారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లే ఎన్డిఏ పాలనకు బీహార్ ప్రజలు స్పష్టమైన మద్దతు తెలిపారు అని అన్నారు. బీహార్ ప్రజలకి రొద్దమ్ బిజెపి శాఖ తరపున హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గంగాధరప్ప, నారాయణరెడ్డి, మహాదేవ్, తొగట రవిశంకర్, మనోహర్, మోహన్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనల తో హైదరాబాద్ నుంచి పాదయాత్రతో అయ్యప్ప స్వామి భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శుక్రవారం దాదులూరి గంగమ్మ స్వామి దేవాలయము దగ్గర భిక్ష ఏర్పాటు చేయించారు., భోజనం ఏర్పాట్లు చేసినందుకు అయ్యప్ప స్వామి భక్తులు ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో పరిసే సుధాకర, భీమనేని ప్రసాద్ నాయుడు, మాధవరెడ్డి ,ఏలుకుంట్ల గుత్తా సూరి,మోపూరి రామ్మోహన్ ,జయ ప్రకాష్ రెడ్డి,బెస్త ఎర్రి స్వామి, వాల్మీకి అదేప్ప,చీమల రామంజి రామగిరి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, చీమల సూరి క్లస్టర్ రామంజి పి రవి అమర్నాథ్ చౌదర పాల్గొన్నారు..

## ఐసిఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ పంపిణీ

**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు శాసనసభ సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు రామగిరి మండలం లోని పేరూరు గ్రామంలో ఐసిఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత టైలరింగ్ శిక్షణ మరియు ఉచిత కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామగిరి మండల టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తినాయుడు మాట్లాడుతూ ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమానికి సహకరిస్తున్న ఐ సి ఎఫ్ ఫౌండేషన్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న రామగిరి మండల కన్వీనర్ సుధాకర్ మరియు పేరూరు పంచాయతీ తెలుగుదేశం నాయకులు మరియు మహిళలు డీ ఆర్ డి ఏ వెలుగు ఏపిఎం- అనసూయమ్మ,సీసి కిష్టప్ప ,ఐసిఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# హరీష్ బాబు అనుచిత వ్యాఖ్యలపై వైఎస్సార్సీపీ నాయకుల ఫైర్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వైయస్సార్సీపి నాయకులు ఫైరయ్యారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ హరీష్ బాబు నువ్వు చేసిన తప్పులకు గగ్గోలు పెట్టుకుని ఏడ్చే రోజు దూరంలో లేదు అని, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పై నోటికొచ్చినట్లు కారు కూతలు కూస్తూ ఉంటే చూస్తూ ఊరుకోమని నాలుక కొస్తామని. వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెద్దిరెడ్డి శ్రీనివాసులు, మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందమూరి నారాయణరెడ్డి, ఎస్టీసెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవరకొండ రమేష్, ఎస్సీసెల్ నాయకుడు నారాయణస్వామిలు హెచ్చరించారు. ఇటీవల మంత్రి కార్యాలయ ఇన్చార్జిగా చెప్పుకుంటున్న హరీష్ బాబు ఎక్కడి నుంచో ధర్మవరానికి వచ్చి బీజేపీ నాయకుడిగా చెప్పుకుంటూ దందాలు చేస్తూ, ప్రజల్ని పీడిస్తున్నారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తి బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైఎస్ జగన్ కేతిరెడ్డి పై ఇష్టానుసారం అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించారు. ఆర్ఎస్ఎస్ వాదినని చెప్పుకుంటూ తిరిగే హరీష్ బాబు తమ నాయకులపై ఇష్టానుసారం మాట్లాడటం వాళ్ల దిగజారుడు మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. ఇలాంటి వారిని మంత్రి సత్యకుమార్ అనుచరులుగా పెట్టుకోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు, రోగులకు ఉచిత విద్య, వైద్యం అందించాలనే లక్ష్యంతో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 17మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు అని, అయితే ప్రస్తుత ప్రభుత్వం పీపీపీ విధానంతో వాటిని ప్రైవేట్ పరం చేసి పేదల కడుపు కోస్తోందని మండిపడ్డారు. ఈ విషయాన్ని కేతిరెడ్డి ప్రజలకు వివరిస్తే హరీష్ బాబు ఇష్టానుసారం కారుకూతలు కూయడం దారుణమన్నారు.

1989లో జూబ్లీహిల్స్‌లో అపోలో మెడికల్ కాలేజీకి ప్రభుత్వం ఇచ్చిన స్థలానికి పీపీపీ నిబంధనల ప్రకారం ఇన్‌పేషెంట్లకు 10 శాతము, ఔట్‌పేషెంట్లకు 40 శాతము ఉచిత వైద్యం ఇవ్వాల్సి ఉన్నా ఇప్పటివరకూ అది అమలు కాలేదని వారు మండిపడ్డారు. భవిష్యత్తులో మీ పీపీపీ విధానం కూడా ఇలాగే ఉంటుందన్నారు. దేశంలో బీజేపీ పాలిత 17 రాష్ట్రాల్లో మెడికల్ కాలేజీలకు పీపీపీ విధానం ఎందుకు పెట్టలేదని వారు ప్రశ్నించారు. ధర్మవరం నియోజకవర్గంలో ఏడాదిన్నర కాలంలో ప్రజలకు అవినీతి, అక్రమాలతో నరకం చూపిస్తున్నారని వైఎస్సార్సీపీ నాయకులు ఆరోపించారు. కాలువల పూడికతీత పేరుతో రూ.94 లక్షలు ఖర్చు పెట్టి భారీ అవినీతి చేశారని, షాపుల ముందర కాలువలు పగలగొట్టి వ్యాపారులు రూ.30 వేల వరకూ నష్టపోయారన్నారు. కొత్త ఇళ్లు నిర్మించుకోవాలంటే ప్లాన్ అప్రూవల్స్‌కు ముడుపులు తప్పడం లేదని, చెత్త సేకరణలోనూ భారీ అవినీతి జరుగుతోందని విమర్శించారు. ఇంతటి అవినీతి పాలన ధర్మవరం ఎప్పుడూ చూడలేదన్నారు. ధర్మవరం ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే ఏదైనా మంచి చేస్తారని భావించారు. కానీ శివానగర్%-%కదిరిగేట్ రైల్వే ఓవర్‌బ్రిడ్జ్ (ఆర్‌వోబీ)లో కేతిరెడ్డి చేసిన పనులే తప్ప కొత్తగా ఒక్క పిల్లర్ కూడా వేయలేదన్నారు. గుంతలమయమైన రోడ్లు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు, చెత్త పాలన ఇవే బీజేపీ పాలన ఫలితమని అన్నారు. మంత్రి సత్యకుమార్ ఇప్పటికైనా గ్రహించి, నోటికొచ్చినట్లు మాట్లాడే అనుచరులను అదుపులో పెట్టాలని, లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు.తమ నాయకుడు సంస్కారం నేర్పినందునే ఇప్పటికీ శాంతిగా మాట్లాడుతున్నామని, పరిస్థితులు మార్చుకుంటే వేరేలా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోయరమాదేవి, నాయకులు కత్తెపెద్దన్న, ఏలకుంట్ల లక్ష్మీనారాయణ, బడన్నపల్లి నర్సింహులు, కుణుతూరు గోపాల్, వెంకటరమణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిల్డ్రన్స్ డే

**హాజరైన సిడిపిఓ డాక్టర్ శాంత లక్ష్మి**



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలో రాజీవ్ కాలనీ అంగన్వాడి సెంటర్లో సిడిపిఓ డాక్టర్ శాంత లక్ష్మి ఆధ్వర్యంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి అధ్యక్షతన చిల్డ్రన్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజీవ్ కాలనీలోని అంగన్వాడి సెంటర్లో తల్లుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో శాంతలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు తల్లులకు చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ పిల్లలను ఐదు సంవత్సరాల వరకు చాలా జాగ్రత్తగా చూసుకోవాలని ఈ వయసులో పిల్లలకు చాలా ఏకాగ్రత, నేర్చుకునే శక్తి, గ్రహణ శక్తి ఎక్కువగా ఉంటుందని ఈ వయసులో పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి తల్లులు ప్రముఖ పాత్ర పోషించాలని ఈ వయసులోనే పిల్లల మెదడు 80% నిర్మాణం అవుతుందని తెలియజేశారు. అందువలన పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించి వారిని శారీరకంగా ఆరోగ్యంగా ఉండడానికి తోడ్పాటు అందించాలని సూచించారు. పిల్లలకు బిస్కెట్లు చాక్లెట్లు ఫాస్ట్ ఫుడ్స్ పెట్టకూడదని పండ్లు కూరగాయలు చిరుధాన్యాలు పప్పు దినుసులు వాటితో తయారు చేసిన వంటలు తాజాగా పెట్టాలని సూచించారు. వారిని బాగా ఆటలాడించాలని వారితో తల్లులు బాగా కబుర్లు చెప్పాలని సూచించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వరకు పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపాలని అక్కడ జరిగే కార్యక్రమాల వల్ల పిల్లలు మానసికంగా కూడా అభివృద్ధి సాధిస్తారని తెలియజేశారు. అలాగే ఈ మాసం అంతర్జాతీయ దత్తత మాసం అని దీనిపై కూడా సిడిపిఓ తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లలను అమ్మడం కానీ కొనడం గాని నేరమని పిల్లలు లేని తల్లి దండ్రులు ప్రభుత్వం నుండి దత్తత తీసుకోవచ్చని దీనికోసం సిఏఆర్ఏ వెబ్సైట్లో అప్లై చేసుకోవచ్చని తెలియజేశారు. దీనికి కావలసిన అర్హతలను, విధి విధానాలను తల్లులకు తెలియజేశారు. అలాగే పిల్లల హక్కుల గురించి తల్లులతో చర్చించారు. పిల్లలకు, తల్లులకు పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మి, మనోహరి సహాయకురాలు సునీత పాల్గొన్నారు.

# శాంతి హత్య కేసులో ముగ్గురిపై కేసు నమోదు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెళుగుప్ప గ్రామంలోని బీసీ కాలనీలో భార్య శాంతిని, భర్త ఆంజనేయులు అనుమానంతో అతి కిరతకంగా కొడవలితో నరకి హత్య చేసి పోలీసులుకు లొంగిపోయిన విషయం తెలిసిందే. శుక్రవారం విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ మహానంది, ఎస్సై శివ, ట్రైనింగ్ ఎస్ఐ మహేష్ తో కలిసి మాట్లాడుతూ శాంతి హత్య కేసులో ముగ్గురిపై కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు. మృతిరాలి తమ్ముడు హరి పిర్యాదుమేరకు వివరాలు తిప్పే స్వామి, శాంతిని కొన్నినెలలుగా వెంటబడి వీధించే వాడాని ఈ పద్దతి మార్చుకోవాలని సంసారాలు పాడైపోతాయి హెచ్చరించిన మారలేదనీ, గురువారం ఇంట్లోకి దూరి తమ కోర్కె తీర్చాలని వెంటపడి, బలవంతం చేయడంతో కేకలు వేసింది విని మేము అక్కడికి వెళ్లగా ఇంట్లోనుంచి పారిపోయాడు. పరిగెత్తిపోయిన తిప్పేస్వామిని చూసి కొడుకు జయసింహా శాంతి పై దుర్భాషలాడాడు. అక్రమ సంబంధం అంటగాడుతూ శాంతి భర్త కు ఫోన్ చేశాడు. మీ భార్య ప్రవర్తన ఇలా వుందీ నువ్వు చంపుతావా నేను వెళ్లి చంపాలా అని ఫోన్ చేశారు. తన తండ్రితో అక్రమ సంబంధం కొనసాగిస్తుందని తెలిపి హత్య చేసేలా ప్రోత్సాహించారు. తమ కోర్కె తీర్చాలని వేధించిన తిప్పేస్వామిపైన, హత్యాచాసేలా రెచ్చగొట్టిన జయసింహాపైన, ఎవరో మాటలు విని కట్టుకున్న భార్యనే హత్య చేసిన భర్త ఆంజనేయులపై కేసు నమోదు చేస్తున్నామన్నారు.

# బిహార్‌లో మరోసారి మోడీ ప్రభంజనం

**బీజేపీ ఘనవిజయం పై హర్షం - జిల్లా అధ్యక్షులు జి మోహన్ శేఖర్**



గోరంట్ల, మేజర్ న్యూస్ : బిహార్ లో మరోసారి మోదీజీ – నితీష్ ద్వయం ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిందని అభివృద్ధికి పట్టం కట్టిన శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు మోహన్ శేఖర్ హర్షం వ్యక్తం చేశారు. అయన బిహార్ ప్రజలకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కుంభ కోణాలు, దౌర్జన్యాలు అన్యాయాలు అక్రమాలు చేసి అక్రమాస్తులు కూడబెట్టిన రాజకీయ నాయకుల వారసత్వాన్ని మట్టికరిపించి అలాగే దేశం లో కులాలు మతాల మధ్య చిచ్చుపెట్టి ఎలాగైనా అధికారం కైవసం చేసుకోవాలని తాపత్రయ పడుతున్న రాహుల్ గాంధీ సోనియా గాంధీ వారికి కనీసం వారి పార్టీ ప్రాంతీయ పార్టీల తో కూడా పోటీ పడలేక పోటీ చేసిన 95%స్థానాలలో డిపాజిట్లు గల్లంతు అయ్యాయి అంటే ప్రజల్లో వారిపై ఉన్న వ్యతిరేకత ఎంత ఉందో తెలుస్తుంది. అదేవిధంగా రాబోయే రోజుల్లో దక్షిణాది రాష్ట్రాలలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల్లో కూడా భవిష్యత్ లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావటం ఖాయం అన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సాధించిన విజయానికి ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ బీజేపీ ఎన్డీయే కూటమి నాయకత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

**. మండల విద్యాశాఖ అధికారి**

**అక్షయ ఈ టెక్నో స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం..**



రామగిరి మేజర్ న్యూస్: విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దితే దేశానికి వారు భవిష్యత్తు అవుతారు అని మండల విద్యాశాఖ అధికారి ప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం రామగిరి మండలంలో పేరూరు గ్రామంలోని అక్షయ ఈ టెక్నో పాఠశా లలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగిరి మండల విద్యాశాఖ అధికారి ప్రకాష్ పాల్గొన్నారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమా ల వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవం యొక్క ప్రత్యేకతను గూర్చి విద్యార్థులకు వివరించారు. బాల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు అలాగే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుదర్శన్, ప్రిన్సిపల్ భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న దేశ నాయకుల వేషధారణ



ధర్మవరం రూరల్ నవంబర్ 14 మేజర్ న్యూస్ పలు పాఠశాలల్లో దేశ నాయకుల వేషధారణ అందరిని ఆకట్టుకుంది. ఇందులో భాగంగా పట్టణంలోని యశోద స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను డైరెక్టర్ పృథ్వీరాజ్ ప్రిన్సిపాల్ అనూప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాఠశాల కరెస్పాండెంట్ మల్లికార్జున పాల్గొని బాలల దినోత్సవం వేడుకల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన వేషధారణలు నాటికలు నృత్యాలు వీక్షకులను రంజింపజేశాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**రిషి విద్యాలయ పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు**

పట్టణంలోని రిషి విద్యాలయ పాఠశాలలో ఘనంగా చిల్డ్రన్స్ వేడుకలను నిర్వహించుకున్నారు. ముఖ్యఅతిథిగా శ్వేత లక్ష్మీనారాయణ పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల డీన్ భాస్కర్, సీఈఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏవో రంగారెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రకృతి వైపరిత్యాలపై అప్రమత్తంగా ఉండాలి

**- బి. యాలేరు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించిన**

**ఎస్వి కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు**




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :జాతీయ సేవ పథకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల వాలంటీర్లు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాల మేరకు యూనిట్ 2 జాతీయ ప్రత్యేక శిబిరాన్ని బి.యాలేరు గ్రామ సర్పంచ్ ఎ .రేణుకమ్మ ఆధ్వర్యంలో ఐదవ రోజు కార్యక్రమంలో ప్రకృతి వైపరిత్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గాలివానలు,కరెంట్ షాక్,పిడుగులు, అగ్నిమాపక ప్రమాదాలు, పాముకాటు,వరద లాంటివి వచ్చినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు.అంతకుముందు ప్రాథమిక పాఠశాల లో బాలల దినోత్సవం జరుపుకున్నారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎ ఎర్రిస్వామి, పంచాయతీ కార్యదర్శి మురళిధర్, హెచ్.యం.చెన్నారెడ్డి, ఎన్.ఎస్. ఎస్ పిఓలు జి.ఆనంద్ బాబు , టి.సుదర్శన్ రెడ్డి వాలంటీర్లు, పాల్గొన్నారు.

## శ్రీ నడివీధి గంగమ్మ ఆలయ నిర్మాణానికి విరాళాలు



**తలుపుల, మేజర్ న్యూస్:** మండలం లోని గంజివారిపల్లె గ్రామ యస్.సి కాలనీ నందు శ్రీ నడివీది గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి వైయస్ఆర్సీపీ తలుపుల మండల కన్వీనర్ డీకే బాబు రూ. 15 వేలు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆవుల వివేకానంద రెడ్డి రూ. 10 వేలు విరాళం ను శుక్రవారం వారి స్వగృహంలో గ్రామస్తులకు నగదు అందజేశారు. ఆలయ నిర్మాణానికి అడిగిన వెంటనే సహాయాన్ని అందజేసిన డీకే బాబు కి గంజి వారి పల్లి గ్రామ ప్రజలు ఆలయ ,కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం పై బిజెపి నాయకుల సంబరాలు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నందు శుక్రవారం బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం పై బిజెపి మండల అధ్యక్షుడు వీరాంజనేయులు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల నాయకులు సున్నం పల్లి రంగారెడ్డి బి, అశ్వర్థప్ప, మేకల వెంకటరమణ, గాజు గుంటపల్లి, చలపతి, నరేష్, లక్ష్మీ నారాయణ, లక్ష్మీపతి రెడ్డి, ఆకుతోటపల్లి కిష్టప్ప, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

## టీడీపల్లి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల టి.డి పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా..భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా.. ప్రధానోపాధ్యాయులు కే,భూతన్న మాట్లాడుతూ..స్వతంత్ర భారత వనిని గాడిలో పెట్టడానికి,మార్గదర్శకం చేయడానికి అహర్నిశలు కృషి చేసిన మహనీయులు నెహ్రూ అని,దూరదృష్టి కలిగిన పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ,పారిశ్రామిక, విద్య,వైద్య రంగాల్లో అభివృద్ధికి పరుగులు పెట్టిస్తూ,భారత సమాజంలో సోషలిజానికి ఆధ్యుడిగా పేద,ధనిక అంతరాలను తొలగించి పేదల పక్షపాతిగా,అలీన ఉద్యమం ద్వారా ప్రపంచ దేశాలను ఏకం చేసి ప్రపంచ శాంతి దూతగా ప్రజలచే నిరాజనాల అందుకున్న నవభారత నిర్మాత మన జవహర్లాల్ నెహ్రూ అని పేర్కొన్నారు. నేటి బాలురే రేపటి పౌరులు కనుక నేడు ప్రభుత్వం ద్వారా విద్యను ఆర్జించి తమ జ్ఞానాన్ని సంఘానికి వినియోగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. సూర్య ప్రకాష్,సిపి,రవీంద్ర,గవ్వల రామకృష్ణ,కరణం రఘునాథరావు, పరమేశ్వర్, చైతన్య, ముబీనా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపిలోకి చేరిక

### పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన "పూల"



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని 10 వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్త సాధిక్ తో పాటు మరో 30 కుటుంబాల వారు శుక్రవారం వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి లోకి చేరారు. పార్టీలో చేరిన వారందరికీ పూల శ్రీనివాసులు రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. వైఎస్ఆర్ సీపీ రానున్న రోజుల్లో మరింత బలం పుంజుకుంటుంది. 2029లో జరిగే ఎన్నికల్లో కూడా పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించిన సిడిపిఓ పద్మావతి

**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలంలోని కలెక్టర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు కేజీబీవీ జూనియర్ కాలేజ్ ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ స్కూల్ నందు సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ మన దేశంలో ఆడపిల్లలు చదవాలి – ఆడపిల్లలు ఎదగాలి, బాల్య వివాహాలు గురించి హెల్ప్ లైన్స్ గురించి, 8, 9, 10వ తరగతి ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ చదువుతున్న బాలికలకు పరీక్షల్లో మంచి మార్కులు వచ్చిన బాలికలకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా బహుమతి ప్రదానం అందుకున్నారన్నారు. కంబదూరు జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ యస్ అనురాధ 9 వ తరగతి, కంబదూరు జూనియర్ కాలేజ్ దీప్తి సెకండ్ ఇయర్ ఎంపీ సి గ్రూప్, కంబదూరు కేజీబీవీ స్కూల్ బి. బేబీ, 9వ తరగతి ములకనూరు. జెడ్పీహెచ్ ఎస్ స్కూల్ నేహా 10వ తరగతి వీళ్ళందరికీ ఎమ్మెల్యే అమలినేని సురేంద్రబాబు చేతులు మీదుగా బహుమతి ప్రదానం




అందుకున్నారు. పిల్లలకు చక్కగా చక్కగా ప్రీస్కూల్ కార్యక్రమాలు చేయించిన ఆపిలేపల్లి 1 అంగన్వాడి టీచర్ జ్యోతి కి ప్రథమ్ వాళ్ళ బెస్ట్ అంగన్వాడి టీచర్ కు ఎమ్మెల్యే అమలైన సురేంద్రబాబు చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతి, సూపర్వైజర్ పద్మజ, సుశీలమ్మ, ఓబులమ్మ, భారతి, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నంపల్లి పంచాయతీలో టిడిపి గ్రామ కమిటీ ఎన్నిక



**కంబదూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ పిలుపు మేరకు, అనంతపురం జిల్లా కల్యాణదుర్గం నియో జకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆద్వర్యంలో శుక్రవారం ప్రజా వేదిక లో కంబదూర్ మండలం చెన్నంపల్లి గ్రామ కమిటి, బూత్, యూనిట్ ఇంచార్జి, క్లస్టర్ ఇంచార్జిలతో అమిలినేని సురేంద్ర బాబు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కంబదూరు మండలం సీనియర్ నాయకు లు, సింగల్ విండో అధ్యక్షులు పి.బాబయ్య, డీలర్ తలారి ప్రసాద్, పైడి సంజీవరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బాలప్ప, బోయ ముత్యాలు, తంబూరి గంగప్ప, గణేష్, చెన్నంపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నియోజక వర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి కలశ, ధ్వజ స్తంభ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండలం ఎస్ కోనాపురం గ్రామంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు వీరబ్రహ్మేంద్రస్వామి కలశ, ధ్వజ స్థంభం ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ సీనియర్ నాయకులు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేనిని, టీడీపీ నాయకులకు సాధర స్వాగతం పలికి స్వామి వారి దర్శనము చేయించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుని సన్మానించారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యే ని కలువగా వారికి చిన్నారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## 17న చలో ఢిల్లీకి తరలిరండి

### -ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్

**అనంతపురం రూరల్ మెజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయిపై న్యాయవాది రాకేష్ కిషోర్.. బూటు విసిరేసి దాడి చేయడానికి నిరసిస్తూ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈనెల 17న చలో ఢిల్లీ కు పిలుపునిచ్చారని.. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీ ఆర్ దాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టులో అక్టోబర్ 10న.. ఖజురహో విష్ణుమూర్తి విగ్రహ స్థాపన విషయంలో.. న్యాయవాది రాకేష్ కిషోర్.. వాదిస్తుండగా.. తమ పరిధిలో కాదని.. పురావస్తు శాఖను.. అడగాలని.. ప్రధాన న్యాయమూర్తి గవాయి. రాకేష్ కిషోర్ చెప్పడంతో ఆగ్రహంతో.. బూటు విసిరేసి దాడి చేశారని,,, ఈ సంఘటన దేశ మొత్తం ఆగ్రహం వ్యక్తం చేసిందని, దళిత సామాజిక వర్గానికి చెందిన ఉన్నత పదవిలో ఉన్న ప్రధాన న్యాయమూర్తిని... అవమానకరంగా.. మాట్లాడి దాడి చేయడాన్నీ... రాజ్యాంగంపై జరిగిన దాడిగా.. మందకృష్ణ అభివర్ణించారని తెలిపారు. దాడి చేసిన వ్యక్తిపై మానవ హక్కుల కమిషన్ సుమోటో కేసు నమోదు చేసి... ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని.. డిమాండ్ చేస్తూ.. . నవంబర్ 17న ఢిల్లీలో తలపెట్టిన.. కార్యక్రమానికి దేశవ్యాప్తంగా.. ప్రజలు తరలివచ్చేలా... మందకృష్ణ విస్తృతంగా.. ప్రచారం చేస్తున్నారని.. వేలాది మంది ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని దాస్ పిలుపునిచ్చారు.

## కొత్తూరు ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నగరంలోని కొత్తూరు ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల జీవితం ఎల్లప్పుడూ ఆనందం, నవ్వులు , అద్భుతమైన అనుభవాలతో నిండి ఉండాలని ప్రధానోపాధ్యాయులు కొనియాడారు . గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ బాలల దినోత్సవం ప్రాముఖ్యతను, భారత రాజ్యాంగం, దేశం గొప్పతనం, నైతిక విలువలు, నేటి బాలలే రేపటి పౌరులు అని, బాగా చదువుకొని, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి, చదువుకున్న స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆదినారాయణ, ఝాన్సీ లక్ష్మి, బాలరాజు, గణేష్, అలివేలుమంగా, మల్లారెడ్డి, రామాంజనేయులు, కృష్ణ, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నగరంలోని మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా త్రీ టౌన్ ఎస్ఐ డి.నాగేష్, పాఠశాల డైరెక్టర్లు ఎంపి. శ్రీనివాసులు.సి.కరుణాకర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.లావణ్య రామ్ పాల్గొన్నారు. ముఖ్య అతిథి ఎస్ఐ నగేష్ మాట్లాడుతూ బాలల దినోత్సవం ప్రత్యేకత, పిల్లలకు ఎంతో ఇష్టమైన చాచా నెహ్రూ గొప్పతనం గురించి వివరించారు. విద్యార్థులకు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులు నెహ్రూ వేషధారణతో వేదికకి మరింత అందాన్ని చేకూర్చారు. పిల్లలందరూ వివిధ రంగుల రంగుల వస్త్రధారణతో



ఆటపాటలతో మరింత అందాన్ని చేకూర్చారు. చిన్నారులు తీయని మాటలతో నెహ్రూ గురించి ఎంతో చక్కగా వివరించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు. చివరలో జనగణమన పాడి, స్వీట్స్ పంచి కార్యక్రమాన్ని ముగించారు.



# నవ్వుల జీవితమే బాల్యానికి నిజమైన సంపద

### ఐసిడిఎస్ సిడిపిఓ అనురాధ

### అంగన్వాడి కేంద్రంలో నెహ్రూ జయంతి వేడుకలు

**అనంతపురము మేజర్ న్యూస్ :** చిన్నారుల బాల్యం నవ్వులతో ఆటలు, విద్యా పాటలతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదగాలని ఐసిడిఎస్ సిడిపిఓ అనురాధ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం..ఐసిడిఎస్ సిడిపిఓ అనురాధ, బాల రక్షా భారత్ ఆధ్వర్యంలో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పిల్లలపై ఉన్న అపార ప్రేమ ను స్మరించుకుంటూ మన చిన్నారుల కలలు మరింత ఎత్తులకు ఎగరాలని వారి బాల్యం నవ్వులతో నిండాలని నేటి బాలలే రేపటి పౌరులని గుర్తు చేసుకున్నారు. బరమప్ప వీధి అంగన్వాడీ కేంద్రం నందు పిల్లలకు దేశ నాయకుల ఫ్యాన్సీ డ్రెస్సులను వేసి వీటితోపాటు వృత్తి కీ సంబంధించిన టీచర్ డాక్టర్ లాయర్ పోలీస్ డ్రెస్సులతో బాలల దినోత్సవం జరుపుకున్నారు. అందుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి ఫిరోజ్, సిడిపిఓ అనురాధ, కార్పోరేటర్ జనబలం బాబా, చిల్డ్రన్స్ పీడియాట్రిక్ సర్జన్ హరిప్రసాద్, నాయుడమ్మ కేఎస్ ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్, సూపర్వైజర్లు విజయలక్ష్మి, హేమలత, హేమలత గౌడ్, అంగన్వాడి వర్కర్స్ కె ఎస్ ఆర్ కాలేజ్ లెక్చరర్స్ ఫ్రీ స్కూల్ ట్రైనింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్కేయూ డిగ్రీ కళాశాలల కబడ్డీ టోర్నమెంట్ రన్నర్స్ గా శ్రీవాణి డిగ్రీ కళాశాల జట్టు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో జరుగుతున్న ఎస్కేయూ ఇంటర్ టోర్నమెంట్ కబడ్డీ పోటీలలో .. భాగంగా శుక్రవారం శ్రీవాణి డిగ్రీ కళాశాల, ఆర్ట్స్ కళాశాల జట్ల మధ్య ఎంతో ఉత్కంఠ భరితంగా ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో స్వల్ప తేడాతో.. ఓడిపోయి.. శ్రీవాణి డిగ్రీ కళాశాల.. టోర్నమెంట్ రన్నర్స్ గా నిలిచారని ఫిజికల్ డైరెక్టర్ ఆంజనేయులు, లక్ష్మి తెలియజేశారు. అద్భుత ప్రతిభతో టోర్నమెంట్ రన్నర్స్ గా నిలిచిన.. శ్రీవాణి డిగ్రీ కళాశాల విద్యార్థులను... కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ సుధీర్ రెడ్డి, సీఈవో సుధాకర్ అభినందించారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి పలు సమస్యలపై సిపిఐ నాయకులు వినతి పత్రం



**నార్పల, మేజర్ న్యూస్:** మండలకేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి మండలంలోని నార్పల, పుట్లూరు, తాడిమర్రి నుంచి ప్రజలు వైద్యం కోసం హాస్పిటల్ కి వస్తున్నారు. ఈ ఆసుపత్రిలో ఒక డాక్టర్ సరిపోవడం లేదు. డాక్టర్లు స్టాప్ అదనంగా పెంచాలి రాత్రి పూట డాక్టర్ ను ఏర్పాటు చేయాలి, అలాగే ఈ ఆస్పత్రి 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలి. కొత్త బస్టాండ్ నుంచి నార్పల.క్రాస్ వరకు అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఈ రోడ్డు ఫోర్ లైన్చేయాలి. చేయాలని. సిపిఐ కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించాలని అలాగే కాలనీలో సిసి రోడ్లు సైట్ కాలువలు.ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.





# నార్పల ప్రజాదర్బార్‌లో ప్రజాసమస్యల వెల్లువ

### కొద్దిమంది అధికారుల నిర్లక్ష వైఖరి పై మందలింపు

### సకాలంలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు

### అభివృద్ధి పనులకు రాజకీయాలు అడ్డంకి చేయవద్దని హెచ్చరిక

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**నార్పల మేజర్ న్యూస్ :** నార్పల మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని,ప్రజల నుండి పలు సమస్యల పై నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యంగా నార్పల మండల కేంద్రంలో వీధిలైట్లు, శానిటేషన్, నీటి సమస్య, రోడ్ల ఏర్పాటు, భూ ఆక్రమణలు, రెవెన్యూ, విద్యుత్ సమస్యలు, ఇంటి స్థలాలు, పక్కా ఇండ్ల కొరకు, తదితర అంశాలపై పలువురు అర్జీల రూపంలో వినతి అందాయని తెలిపారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ ఆక్రమణలు గురించి, అలాగే పలు గ్రామాలలో చివరకు స్మశానవాటికలను కూడా గత వైసిపి నాయకులు ఆక్రమించారని ప్రజలు తెలుపగా ఆశ్చర్యానికి గురయ్యామని చివరికి వైసిపి నాయకులకు స్మశానవాటికలు కూడా తక్కువ అయ్యాయని విమర్శించారు. ప్రజా దర్బారు లో ప్రజలు ఇచ్చిన అర్జీలు, ఫిర్యాదు పత్రాలను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించి, సంబంధించిన శాఖ అధికారికి అందజేశారు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలిస్తే చిన్నపాటి సమస్యలను కూడా సంబంధించిన పంచాయతీ కార్యదర్శి, సంబంధించిన సిబ్బంది నిర్లక్ష్య ధోరణి అవలంబించినట్లు తెలియడంతో అధికారులను మందలించారు. ముఖ్యంగా విద్యుత్ వీధి దీపాలు, పారిశుద్ధ్యము, నీటి వసతి, తదితర సమస్యల పరిష్కారం చేయుటలో ఎందుకు నిర్లక్ష్యం వహించారని సంబంధించిన కార్యదర్శులు, విద్యుత్ సిబ్బంది తదితరులపై అసహనం వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యల పట్ల శ్రద్ధ వహించి బాధ్యతగా పనిచేయాలని సూచించారు. స్మశాన స్థలాల ఆక్రమణ గురించి సర్వే చేయించి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యుత్ సిబ్బంది కూడా రైతులను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ముఖ్యంగా విద్యుత్ లైన్ మాన్లు రైతులకు అందించే విద్యుత్ విషయంలో చాలా శ్రద్ధ వహించాలని అన్నారు.గతంలో 16 కోట్ల రూపాయ లుతో రోడ్ల అభివృద్ధి చేశాము, ఇంకా రోడ్ల ఏర్పాటు కొరకు రూ.20 కోట్ల అంచనాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వినతి చేసినట్లు తెలిపారు. స్థానికంగా వైసీపీ ప్రజాప్రతినిధులు పలు సమస్యలు పై తీర్మానాలు ఇవ్వడం లేదని కొందరు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దృష్టికి తెచ్చారు. వాటిపై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాజకీయాలకు తావులేకుండా చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే, అభివృద్ధి పనులు కు వైసీపీ ప్రజాప్రతినిధులు తీర్మానాలు ఇవ్వకుండా అడ్డు కోవడం సబబు కాదన్నారు. స్థానిక అభివృద్ధి పనులు పై తీర్మానాల పరిష్కారం చేయాలని ఎంపీడీఓకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, MRO అరుణ కుమారి , ఎంపీడీఓ మమతా దేవి , ఇతర మండల, జిల్లా స్థాయి అధికారులు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహ వ్యాధిపై గ్రామాలలో అవగాహన కార్యక్రమం




**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం తరిమెల సీహెచ్ సీ వైద్య అధికారి డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని సచివాల యాల పరిధిలోని హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రాలలో ప్రపంచ మధుమేహ వ్యాధి దినాన్ని నిర్వహించారు.తరిమెల,ఉల్లికల్లు,ఉల్లికల్లు, కొరివిపల్లి,పెరవలి తదితర గ్రామాలలో కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహం ముప్పు అందరికి ఉందనే ప్రధానమైన నినాదంతో కార్యక్రమం నిర్వహించామని అన్నారు.జీవనశైలి,జీవన విధానంలో మార్పులు, ఆహారపు అలవాట్లలో మార్పులు, వ్యాయామం లేక పోవడం, ఒత్తిడి మరియు చెడు అలవాట్లు తదితరాల ద్వారా చాలా వరకు మధు మేహం వ్యాధికి గురవుతున్నారని తెలిపారు.ప్రధానంగా కల్తీ,నిల్వ చేసిన ప్రాసెస్డ్ ఆహారం,ఫాస్ట్ ఫుడ్స్ ను నివారించాలని, ధూమపానం,మద్యపానం లకు స్వస్తి పలకాలన్నా రు. తగిన శారీరక వ్యాయామం చేయడం,యోగ,ధ్యానం మధుమేహం బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, పిహెచ్ఎన్ గ్రేస్ లత, మహిళా పర్యవేక్షకురాలు నాగమ్మ, పర్యవేక్షక సిబ్బంది సీహెచ్ఓ గంగాధర్, సూపర్ వైజర్ చంద్రశేఖర రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి భారీ విజయం.

### -.కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్



**మడకశిర, మేజర్ న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న దేశ అభివృద్ధిని చూసి బీహార్ ప్రజలు మరోసారి అభివృద్ధి రాజకీయాలకు, పారదర్శక పరిపాలనకు దేశానికి ముందుకు నడిపించే సమర్థ నాయకత్వానికి తమ పూర్తి మద్దతు ప్రజలు తెలియజేస్తూ ఎన్డీఏ కూటమికీ భారీ విజయాన్ని అందించడం జరిగిందని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ముందుకు నడిపించే సమర్థ నాయకత్వ విశ్వాసంతో బీహార్ ప్రజలు ఎన్డీఏ కూటమికి ఘన విజయాన్ని అందించడంతో దేశ వ్యాప్తంగా ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారన్నారు. ఈ విజయం భారతియ జనతా పార్టీ చేపట్టిన అభివృద్ధి అజెండాకు దేశాన్ని వికసిత భారతం వైపు నడిపించే మోడీ దూరదృష్టి నాయకత్వానికి ప్రజల నుండి వచ్చిన భారీ మెజారిటీ అని ఆయన తెలిపారు. దేశం అభివృద్ధిలో ముందుకు సాగడానికి ఎన్టీఏ కూటమి భాగస్వామి ప్రభుత్వంలో మరింత బలంగా అడుగులు వేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుతంత్రాలు చేసినా వాటిని తిరస్కరిస్తూ ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు తెలిపిన బీహార్ ప్రజలకు చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా అన్నపూర్ణేశ్వరి విగ్రహ పునః ప్రతిష్ట



**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని నంది సర్కిల్లో గల అయ్యప్ప స్వామి ఆలయం ప్రక్కన మాత అన్నపూర్ణేశ్వరి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు బాలాజీ గురు స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామున అమ్మవారికి ప్రత్యేకంగా పూజలను నిర్వహించి ప్రతిష్టించారు. అనంతరం పంచామృతాభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించి ప్రత్యేకంగా అర్చనలు, పూజలు జరిపారు. అదేవిధంగా చండీ హెూమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి విశేషంగా పూజలు జరిపారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాద పంపిణీ చేపట్టారు.



## బీహార్ లో ఎన్డీఏ గెలుపుపై అనంతలో బిజెపి సంబరాలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, జెడియు కూటమి అఖండ విజయం సాధించడంతో... అనంతపురం నగరంలో క్లాక్ వద్ద బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొనకొండ రాజేష్ , రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాస్ , స్టేట్ సేల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి , రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి.. నాయకులకు, కార్యకర్తలకు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీహార్ లో మరోసారి అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారని, బిజెపి, నితీష్ కుమార్ సమక్షంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, 200 స్థానాలు పైగా బిజెపి గెలవడానికి, ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన, ప్రజల నమ్మకమేనని తెలిపారు. దేశంలో 70 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో దేశ ప్రజలు లేరని, ఎన్నికలలో గెలుపు కోసం కాంగ్రెస్ ఎంత నీచానికైనా దిగజారుతుందని అందుకే వారికి సరైన బుద్ధి బీహార్ ప్రజలు చెప్పారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రతాప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు అశోక్ రెడ్డి,ఆంజనేయులు, శ్రీదేవి సీనియర్ నాయకులు రత్నమయ్య, వసుంధర,లలిత్ కుమార్, ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, పామిశెట్టి నాగరాజ్,మారుతి గోవింద ప్రసాద్, దేవరాజ్, జిల్లా కార్యదర్శిలు నారాయణరెడ్డి, నాగేంద్ర, కవితా శర్మ, మల్లారెడ్డి, మండల అధ్యక్షులు లక్ష్మణ్, చిత్రాల రాజేష్,పవన్ దర్శన్ పాల్గొన్నారు.

## నేటి బాలలే భావి భారత పౌరులు

**- కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని 30వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన 30 వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బాలలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు మెలగాలని చదువుతోపాటు సంస్కారం కూడా అలవర్చుకోవాలని తెలిపారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శీగిపల్లిలో బాలల దినోత్సవం

**పరిగి మేజర్ న్యూస్ :** పరిగి మండలంలోని శీగిపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. విద్యార్థులు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు క్రాంతిభాషా, నెహ్రూ సేవలను స్మరించారు. విద్యార్థులకు బహుమతులు, పెన్నులు, బిస్కెట్లు హిందూపురం బాలాజీ సూపర్ మార్కెట్ యజమానులు సి.టి. బాలాజీ, ద్వారకానాథ్ రెడ్డి అందజేశారు. పేద పిల్లల విద్యాభివృద్ధికి సహకరిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకరరెడ్డి, గోపాల్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.





## దేశ సాంకేతిక రంగం అభివృద్ధిలో.. నెహ్రూ కీలక పాత్ర

**- జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య సుదర్శన రావు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** దేశంలో సాంకేతిక రంగం అభివృద్ధి, పరిశోధనలకు, నూతన ఆవిష్కరణలకు తొలితరం ప్రధాని జవహర్లాల్ నెహ్రూ.. ఎంతో ప్రోత్సహించి... ఆద్యుడుగా నిలిచారని జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు పేర్కొన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రు జయంతి వేడుకలను శుక్రవారం జేఎన్టీయూలోని పరిపాలన భవనం, కళాశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. తొలుత నెహ్రు చిత్రపటానికి, కళాశాల ఆవరణంలో ఉన్న జవహర్ లాల్ నెహ్రు విగ్రహానికి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు , ఓఎస్డి టు విసి ఆచార్య ఎన్. దేవన్న , రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ,యూనివర్సిటీ ఉన్నతాధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపకులపతి సుదర్శన్ రావు మాట్లాడుతూ సాంకేతిక రంగం అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు ఆనాడే పేర్కొన్నారని తెలిపారు. ఆ దిశగా అందరు ప్రయత్నం చేయాలని, పరిశోదనాత్మకంగా ఆలోచించినప్పుడు నూతన ఆవిస్కరనలకు అవకాశం ఉంటుందనీ తెలిపారు. దేశ తొలి ప్రధాని నెహ్రు చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. నెహ్రు అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయనలోని విశిష్ట వ్యక్తిత్వం, సమయపాలన, ప్రతి ఒక్కరు అలవరుచుకోలని అన్నారు. ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి అధ్వర్యంలో నెహ్రు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య భానుమూర్తి , ఆచార్య సత్యనారాయణ , వైశాలి ఘోర్పడే , , ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, సురేష్ బాబు , ఆచార్య ఈశ్వర్ రెడ్డి , సుజాత , వి.బి. చిత్ర , ఆచార్య బి. దుర్గా ప్రసాద్, ఆచార్య జి.వి. సుబ్బారెడ్డి , ఆచార్య పద్మ సువర్ణ , ఆచార్య ప్రశాంతి , డాక్టర్ టి. నారాయణ రెడ్డి , ఆచార్య చంద్ర మోహన్ రెడ్డి , ఆచార్య శివ కుమార్ , ఆచార్య శంకర్ శేఖర్ రాజు , డాక్టర్ అంకారావు , డాక్టర్ శ్రీధర్ , పిఆర్వో డాక్టర్ ఓం ప్రకాష్ , ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శారద , ఫైనాన్స్ ఆఫీసర్ శ్రీ వెంకట శివారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి , ఇంచార్జ్ వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య కే. మాధవి , డాక్టర్ యం. రామ శేఖర రెడ్డి , డాక్టర్ అజిత , డి.ఆర్ , ఏఆర్ లు, భోధన, భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## మోసకారి చంద్రబాబును నమ్మొద్దు

**చదం "రచ్చబండ" లో వైఎస్సార్సీపీ నాయకులు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ గా పేరొందిన చంద్రబాబు నాయుడును నమ్మి మరొక్కసారి మోసపోవద్దని వైఎస్సార్సీపీ నాయకులు ప్రజలకు సూచించారు. మండలంలోని చదం మరియు చదం గొల్లలదొడ్డి గ్రామాల్లో శుక్రవారం "రచ్చబండ, కోటిసంతకాల సేకరణ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి, ఎస్ఈసీ సభ్యులు గౌని ఉపేంద్ర రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడారు. అధికారం కోసం అలవికాని అబద్దాలు ఆడడం, అధికారం దక్కాక ఆ హామీలను ఆదమరచి వంచించడం చంద్రబాబునైజం అని విమర్శించారు. గత ఐదేళ్ల వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనను, ప్రస్తుతం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న పాలనను మీరే బేరీజు వేసుకోవాలని తెలిపారు. వైఎస్ జగన్ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన చేస్తే, చంద్రబాబు మాత్రం పేదలను మోసం చేసి, కార్పొరేట్ సంస్థలు, తన అనుచరగణం మాత్రమే బాగుండాలని కోరుకుంటాడన్నారు. వైఎస్ జగన్ పేదల మనిషి అయితే, చంద్రబాబు పెద్దల మనిషి అని అలాంటి చంద్రబాబును నమ్మితే తినే అన్నంలో మట్టి వేసుకున్నట్టేనని దెప్పి పొడిచారు. మోసకారి చంద్రబాబుకు వచ్చే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జి. రామాంజినేయులు, ఎంపీపీ భర్త శివారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు దిలావర్ భాష, చదం సర్పంచ్ వెంకటేశులు, నీలకంఠారెడ్డి, పల్లేపల్లి ఎంపీటీసీ రాజు, వాసుదేవరెడ్డి, హనుమంతప్ప, ప్రభాకర్, గోవర్ధన్, వంకాయల తమ్మన్న, ఈరన్న, ఈరేష్, మల్లాపురం చంద్రశేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, జయణ్ణ, మఠం రుద్రముని, మలకాపురం గోపాల్, నాగరాజు, మురహరి తదితరులు పాల్గొన్నారు.



## బీహార్ లో ఎన్డీయే కూటమి భారీ విజయంపై బిజెపి నాయకుల సంబరాలు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** బీహార్లో ఎన్డీయే చారిత్రక విజయంపై పుట్టపర్తి బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో హనుమాన్ సర్కిల్ నందు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు, బీజేపీ, జేడీయూ విజేతలకు అభినందనలు తెలియజేశారు. ప్రగతిశీల పాలనపై ప్రజలకు ఉన్న నమ్మకమే ఈ గెలుపునకు కారణమని వెల్లడించారు. ప్రధాన మోదీ 'వికసిత భారత్' దార్శనికతకు ప్రజలు పట్టం కట్టారని బీహార్‌లో ఎన్డీయే కూటమి భారీ, చారిత్రక విజయం ముంగిట నిలవడంపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌తో పాటు బీజేపీ, జనతాదళ్ (యునైటెడ్) తరఫున గెలుపొందిన, ఆధిక్యంలో ఉన్న అభ్యర్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ 'వికసిత భారత్' దార్శనికతకు, ఎన్డీయే ప్రగతిశీల పాలనకు ప్రజలు మరోసారి మద్దతు పలికారని తెలియజేశారు "బీహార్‌లో ఎన్డీయే సాధించిన ఈ అద్భుతమైన విజయం, కూటమి అందిస్తున్న ప్రగతిశీల పాలనపై ప్రజలకు ఉన్న నిరంతర విశ్వాసానికి నిదర్శనం. గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'వికసిత భారత్' దార్శనికతకు ఇది ప్రతిబింబం" అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర జిల్లా కోశాధికారి సురేంద్రబాబు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎల్వి రమేష్ బాబు బీజేపీ సీనియర్ నాయకులు కొండమరాజు కత్తి రాజారెడ్డి బాలగంగాధర్ జిల్లా కార్యవర్గ సభ్యులు సోకే రామాంజనేయులు పట్టణ ప్రధాన కార్యదర్శిలు నారాయణ, లక్ష్మీనారాయణ మహానంద, బుక్కపట్నం నాయకులు చెన్నప్ప మహమ్మద్ రఫీ విష్ణు అనిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి అభివృద్ధికి కృషి

## క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా ప్రసాద్




**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మండల క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా ప్రసాద్ అన్నారు. ఇటీవల కదిరిలో జరిగిన కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో మండల క్లస్టర్ ఇన్చార్జిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. కదిరి నియోజకవర్గం శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అభివృద్ధి వైపు అడుగులు పెడుతుందని, తమపై నమ్మకం ఉంచి ఈ ప్రత్యేక గుర్తింపు నిచ్చిన శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్ని రకాల సామాజిక వర్గాలకు న్యాయం చేకూరే విధంగా ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపునిచ్చి అభినందించడం ఆనందదాయకమని. ఎన్నికల హామీల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను అమలుప రిచారన్నారు. విద్యను అభ్యసిస్తున్నతల్లిదండ్రులకు అండగా ఉంటూ తల్లికి వందనం పథకం చదువుతున్న పిల్లలందరికీ లబ్ధి చేకూరిందని, రైతన్నలకు అండగా రైతు భరోసా ద్వారా వారి ఖాతాల్లో ఇచ్చిన హామీ మేరకు నిధులు జమ చేశా రని, కదిరి నియోజక వర్గంలోఎన్నడూ లేని రీతిలో రోడ్లు, అభి వృద్ధి పనులు జరిగాయని, నిరుద్యోగులకు అండగా ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ నిర్వహించి వారి జీవితాల్లో వెలుగునింపారని, అవ్వతాతల ముఖాల్లో ఆనందాన్ని నింపుతూ ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్ల పంపిణీ ఇంటి వద్దకే అందిస్తున్నారని, ఇలాంటి అనేక సంక్షే మ పథకాలను అమలు పరుస్తూ వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు.




# హిందూపురం నారాయణ పాఠశాలలో "మూవీ అండ్ కార్న్" ప్రోగ్రాం

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం లో గల నారాయణ పాఠశాలలో విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆనందం పెంపొందించాలనే సంకల్పంతో మూవీ అండ్ కార్న్ ప్రోగ్రాం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిత్రప్రదర్శనతో విద్యార్థులు ఆనందంగా పాల్గొన్నారుబీ కార్న్ ట్రీట్‌లతో స్నేహపూర్వక వాతావరణాన్ని ఆస్వాదించారు. పాఠశాలలో చిత్ర పరిమళాలు – "మూవీ అండ్ కార్న్" కు విద్యార్థుల నుండి భారీ స్పందన,విద్యార్థుల్లో ఒత్తిడి తొలగించేందుకు, సృజనాత్మక ఆలోచనలకు ఊతమిచ్చేందుకు పాఠశాల రూపొందించిన వినూత్న కార్యక్రమం ఇది.బాల బాలికలు పెద్ద ఎత్తున పాల్గొని, సామూహికంగా సినిమాను ఆస్వాదించారు. అంతేకాదు, కార్న్ ట్రీట్‌లు అందిస్తూ ఆనందంగా గడిపారు.సంపూర్ణ అభివృద్ధి దిశగా విద్యా పద్ధతుల్లో వినూత్నతకు నారాయణ సంస్థ ఉంది.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా పిల్లలు ఆనందంగా గడిపిన ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు.ప్రధాన అంశాలు"చదువుతో పాటు వినోదాన్ని కలిసిచేర్చే కార్యక్రమాలతో విద్యార్థుల్లో సానుకూలత పెరుగుతుంది" అన్నారు ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి అన్నారు.భవిష్యత్‌లో కూడా ఇలాంటి ఉత్తేజక కార్యక్రమాలను నిర్వహించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బి ప్రభాకర్ రెడ్డి, ఏవో ముత్యాలు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి గ్రంథాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పాఠకు లు పూలమాలలు అర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రిటైర్డ్ గ్రంథాలయ అధికారి ఇమామ్ సాబ్ మాట్లాడుతూ నెహ్రూ స్వతంత్ర భారత తొలి ప్రధానిగా దేశ నిర్మాణానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఆయన పిల్లల పట్ల చూపిన మమకారం, విద్యకు ప్రాధాన్యం, దేశ భవిష్యత్తు రూపుదిద్దే చిన్నారుల పాత్రను మననం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తరువాత గ్రంథాలయ అధికారుల ఆధ్వర్యంలో విద్యార్థులతో "గ్రంథాలయ ప్రతిజ్ఞ" చేయించారు. పుస్తకాల పట్ల ఆసక్తి పెంపొందించుకోవడం, జ్ఞానం సాధనలో గ్రంథాలయాల ప్రాముఖ్యతను ప్రచారం చేయాలని పిల్లలకు సూచించారు.కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మస్తాన్ వలి, రిటైర్డ్ లైబ్రెరి యన్ ఇమామ్ సాబ్, పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి -రైతు సంఘం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో మొక్కజొన్న, వేరుశనగ, వరి తదితర పంటలను సాగు చేస్తున్నారని, ఆ పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దేవేం దర్ నాయక్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో చిక్కుకొని అప్పుల పాలై కనీస ధరతో అమ్ముకునే పరిస్థితిలో ఉన్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం సారించి పంటలను కొనుగోలు కేంద్రాల ద్వారానే కొనాలని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు రైతులపై దృష్టి సారించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి జిల్లా కార్యవర్గ సభ్యులు మండల రైతు సంఘం నాయకులు కోరారు.

## కార్యకర్తకు ఆర్థిక సహకారం అందించిన టిడిపి నాయకులు



**తలుపుల, మేజర్ న్యూస్:** మండలంలోని కుర్లికి చెందిన టీడీపీ కార్యకర్త తేపల్లె గంగాధర్ ప్రమాదవశాత్తు గాయపడ్డా డు. ఈ విషయం తెలుసు కున్న తెలుగు దేశం పార్టీ నాయకులు పరామర్శించి ఆర్థిక సహకారం అందించడం జరిగింది. అలాగే ఈ విషయాన్ని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ లు తెలియ జేసి నుంచి కూడా తగిన సహాయ సహకారాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మేడా శంకర్, గంగరాజు, శ్రీశైలం రమణ,దేవేంద్ర నాయక్, శివారెడ్డి, సాయి, బాబు, ఆది, అశోక్, కదిరప్ప, శివకేశవ, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధుమేహంపై అవగాహన



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి ఆయేషా తశ్నీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచం మధుమేహ దినోత్స వం పై అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా రోజు రోజు పెరుగుతున్న డైబెటీస్ రావడానికి గల కారణాలను, ఆహారపు అలవా ట్లను, త్వరితగతిన మధు మేహాన్ని పరీక్ష ల ద్వారా నిర్ధారించు కొని మందులు వాడకపోతే శరీరం లోని అవయవాలు పాడైపోతాయని, రక్తప్రసరణ సరిగా జరగక గుండె జబ్బు లు వచ్చే అవకాశం ఉందన్నారు. కుటుంబ సభ్యులలో ఎవరికైన మధుమేహం ఉంటే 40 సంవత్సరాల వయసు పైన ఉన్నవారు తప్పక పరీక్ష లు చేయించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకుడు రవీంద్ర, ఏ.ఎన్.ఎమ్ లు, ఆశాలు పాల్గొన్నారు.

# హిందూపురంలో విద్యార్థి సంఘాల డిమాండ్లు



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని ఎన్జీవో హోం లో విద్యార్థి సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు బాబావలి చంద్రశేఖర్ రెడ్డి, నరసింహమూర్తి తదితరులు మాట్లాడుతూ హిందూపురం డివిజన్ వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, ఉర్దూ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ హాస్టల్స్‌కు స్వంత భవనాలు కేటాయించి నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న 6400 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి.

## హిందూపురం నారాయణ స్కూల్‌లో చిల్డ్రన్ డే వేడుకలు



**హిందూపురం మేజర్ న్యూస్ :** హిందూపురం నారాయణ స్కూల్ లో చిల్డ్రన్ దేను ఆనందంగా జరుపుకున్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహభరితమైన వాతావరణాన్ని సృష్టించారు. ఉపాధ్యాయులు పిల్ల ల ప్రాముఖ్యతను గుర్తుచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ముత్యాలు, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కేజీబీపి విద్యార్థులు

**కూడేరు మేజర్ న్యూస్:** అంత ర్ రాష్ట్ర స్థాయికి కూడేరు కె.జి. బి.వి విద్యార్థినియులు స్కూల్ గేమ్స్లొని జరిగిన అండర్ 14/17 అంతరాష్ట్ర కబడ్డి పోటిలకు ఎంపిక అయినట్లు కేజీ విపి పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెలలో అండర్ 14 విద్యార్థినియులుకు 22 నుండి 24 వరకు క్రిష్ణ జిల్లా నోబుల్ కాలేజ్ మజిలి పట్నం లో జరుతాయి.అని తెలిపారు ఇద్దరు కేజీవిబి విద్యార్థినియులు. బానుశ్రీ, అక్షిల్ అలాగే అండర్ 17 విభాగం లో ఇద్దరు విద్యార్థినియులు 22 నుండి 24 వరకు కర్నూల్ జిల్లా లో జరుగుతాయి అని విధార్థినియులు నుంద్రు-ప్రియ, నవ్యశ్రీ పాల్గొంటారు అని పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలిపారు.

## హిందూపురంలో లోటస్ పబ్లిక్ స్కూల్‌లో చిల్డ్రన్స్ డే సందడి




**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** హిందూపురం లోటస్ పబ్లిక్ స్కూల్‌లో చిల్డ్రన్ డే వేడుకలు ఆనందంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి విభిన్న సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఫ్యాన్సీ డ్రెస్సు, పాటలు, నృత్యాలు, ఆటలతో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు,ఉపాధ్యాయులు పిల్లలకు సందేశమిచ్చి, వారి అభివృద్ధి కోసం నూతన లక్ష్యాలను సూచించారు.యాజమాన్యం వారు ఆశీస్సులు ఇస్తూ అభిప్రాయాలను వినిపించారు.ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందించడంతో పాటు, వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు దోహదపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ పేర్కొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన డీకే బాబు



**తలుపుల, మేజర్ న్యూస్:** తలుపుల మేజర్ పంచాయతీ పరిధిలో కుమ్మరపేట నందు నివాసం ఉండే అస్సాన్ మియా ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. శుక్రవారం ఈ విషయం తెలుకున్న వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కృష్ణారెడ్డి (డికె బాబు) ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం అంద జేశారు. ఆయన వెంట వైసిపి నాయకులు ఉన్నారు.

## ఘనంగా భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ప్రణాళిక వ్యవస్థ – పంచశీల ఒప్పందం – అలీన విధానం ఏర్పాటుకు ఆధ్యుడు పండిట్ నెహ్రూ అని శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు ఎం.హెచ్. ఇనాయతుల్లా పేర్కొన్నారు. శుక్రవారం నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశపు తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మహాత్మాగాంధీ అనుయాయులలో అతిముఖ్యుడు. గొప్ప రాజకీయ వేత్త, అంతర్జాతీయత వాది, సమర్ధుడైన పరిపాలకుడు, తత్త్వవేత్త, అద్భుత రచయిత, మానవతావాది, తిరుగులేని దేశభక్తుడు. ఈయన స్వయంగా కళాకారుడు కళాన్వేషకుడులోనూ మానవత్వము, కరుణచూపించే మహనీయుడనీ భారతీయ సంస్కృత సాంప్రదాయాల పట్ల ఎంతో అభిరుచి, గౌరవము కలవారనీ పిల్లలంటే అతిప్రీతి స్వాతంత్ర్య సమరయోధుల తొలివరుసలో ఉన్నవారానీ ఇంతటి మహోన్నతమైన విశిష్ట వ్యక్తి, ఆదర్శమూర్తి అయిన వండిత జవహర్ లాల్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని కీర్తించారు. భారతదేశంలో ప్రణాళిక వ్యవస్థ, పంచశీల ఒప్పందం, అలీనవిధానం ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. భారత రాజకీయలలో శక్తివంతమైన నెహ్రూ–గాంధీ కుటుంబానికి ఈయనే మూలపురుషుడని ఎంఎచ్ ఇనాయతుల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎం.ఈ. కిఫాయతుల్లా తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కన్వీనర్ వన్నా రెడ్డి ప్రమాణ స్వీకారానికి తరలిన వేలాదిమంది కార్యకర్తలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీలో చాలా ఏళ్లగా ఉంటు పార్టీకి సేవ చేసిన యర్రగుంట వన్నారెడ్డి మండల కన్వీనర్ గా ప్రమాణ స్వీకారానికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా రాయదుర్గానికి యర్రగుంట నుండి శుక్రవారం తరలి వెళ్లారు. యర్రగుంట నుండి భారీగా బైక్ ర్యాలీ కనేకల్ క్రాసింగ్ నుండి రాయదుర్గంకు బయలుదేరారు. తెలుగుదేశం పార్టీ క్లస్టర్ఇంచార్జ్ ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు తరలివెళ్లారు. అలాగే మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి ఆయా గ్రామాల నాయకుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారానికి పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

## మహిళా రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం వార్షిక మహాసభ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక రవితేజ మండల సమాఖ్యలో వ్యవసాయ మరియు అనుబంధ మహిళా రైతు ఉత్పత్తుదారుల సహకార సంఘం వార్షిక మహాసభ ను మహిళా రైతు సంఘాల లీడర్లతో జరపడం జరిగింది. ఈ సమావేశంలోటిడిపి పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, నాయకులు గోవింద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ మహిళ రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం ద్వారా ఎరువులు, వ్యవసాయ పనిముట్లు మరియు విత్తనాలు తక్కువ రేట్లకు అందించడం జరుగుతుందని, మహిళ రైతులు పండించిన పంటలకు దళారుల ద్వారా నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని, రవితేజ సంఘం ద్వారా మండల సమాఖ్య ద్వారా పంటలకు కావలసిన పెట్టుబడి మరియు జీవనోపాదులకు రుణాలను అందించడం ఎన్ఆర్ఎల్ఎం ద్వారా మహిళా రైతు సంఘ సభ్యులకు, రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరబోతున్నాయని, పురుగుమందులు లేని ప్రకృతి వ్యవసాయాన్ని రైతులకు తెలియజేసి, ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక పంట దిగుబడులు పొందడానికి, మహిళా సంఘ రైతులు అభివృద్ధి చెందడానికి మండలంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఏపీఎం సురేఖ తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, నాయకులు గోవింద్ సిసి లూ రాంప్రభూ, మంజునాథ, శివప్రసాద్, నారాయణప్ప, అకౌంటెంట్ నాగమణి, మహిళా రైతు సంఘం లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## మణికంఠ పై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

### 17వ తేదీ నుంచి యధావిధిగా మండల పూజలు ప్రారంభం

### శ్రీ సాయి అయ్యప్ప సేవ సమాజ్ సెక్రెటరీ నాగలింగారెడ్డి



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురంలోని చెరువు కట్టపై ఉన్న అయ్యప్ప స్వామి ఆలయ వివాదంపై స్పష్టత వచ్చింది. ఆలయంలో పూజలు యధావిధిగా కొనసాగించాలని కోర్టు నుంచి ఆదేశాలు అందాయి. ఈ నేపథ్యంలో శ్రీసాయి అయ్యప్ప సేవ సమాజం సెక్రటరీ నాగలింగారెడ్డి తోపాటు సభ్యులు కమలానగర్ లోని సేవ సమాజంలో మీడియా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. గతంలో కొంత మంది అయ్యప్ప స్వామి ఆలయ విషయంలో అనేక విధాలుగా ఆరోపణలు చేశారన్నారు. అయితే ఈ ఆరోపణలన్నీ అవాస్తవమని జిల్లా అధ్యక్ష పదవిలో ఉన్న మణికంఠ రికార్డు నిర్వాహకులన్నీ సక్రమంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే కోర్టు నుంచి స్టేటస్ అండ్ కో తీర్పు వచ్చిందన్నారు. గతంలో ఆరోపణల దృష్ట్యా రికార్డులన్నీ పరిశీలించామని, ఎక్కడ అక్రమాలు జరిగినట్లు నిరూపితం కాలేదని అయ్యప్ప సేవా సమాజం కార్యదర్శి నాగలింగారెడ్డి తెలిపారు. గతంలో అవిశ్వాస తీర్మానం పెడితే కేవలం నలుగురు సభ్యులు మాత్రమే ఆమోదించారని, ఈ అవిశ్వాస తీర్మానం రద్దు చేస్తున్నట్లు రిజిస్టర్ ప్రకటించారన్నారు. దీంతో అయ్యప్ప స్వామి ఆలయం వివాదం ఇప్పటికి ముగిసిందన్నారు. దీనిపై ఎలాంటి ఆరోపణలు చేయటానికి వీలులేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మణికంఠ మాట్లాడుతూ.. ఈ నెల 17 నుంచి అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. పోలీసుల సమక్షంలో లాకర్ ను తెరిచి బంగారు ఆభరణాలను స్వామివారికి అలంకరించి, మలయాళ సమాజ్ అధ్యక్షుడు నందకుమార్, శ్రీసాయి అయ్యప్ప సేవా సమాజం కార్యదర్శి నాగలింగారెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు యధావిధిగా నిర్వహిస్తామన్నారు. ఈ ఆలయ విషయంలో తప్పుడు ఆరోపణలు చేయటం మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి వీరాంజనేయులు, భక్తాదులు సోను, వెంకటేష్, భరత్, హేమ కిరణ్, అంకే తేజ, రాజా, భార్గవ్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందిస్తూ సాయం అందిస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్

### బాలికకు మూడు చక్రాల సైకిల్ అందించిన ఇన్ఫినిటీ ట్రస్ట్

### అభాగ్యులకు సహాయం చేయడమే మా ధర్మం - చైర్మన్ బద్దే నాయక్



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : స్పందిస్తూ సహాయం అందిస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఎన్నో అవార్డులు, ప్రశాంశాలు, ప్రజల మన్నులను పొందిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవలకు నిలయముగా కళ్యాణదుర్గం పట్టణంలో ట్రస్ట్ నిలిచిందని అభాగ్యులు ప్రశంస వరాలు కురిపిస్తున్నారు. నియోజకవర్గంలో అనారోగ్యానికి గురై, ఉన్నత చదువులకు నిరుపేద విద్యార్థులకు, గత 2025 డీఎస్సీ మెటీరియల్స్ ఇలా ఎన్నోసేవ సామాజిక కార్యక్రమాలు చేస్తున్న ఇన్ఫినిటీ చార్టబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ ఆధ్వర్యంలో ఆంధ్ర కర్ణాటక తమిళనాడు ఉన్నత స్థాయిలో ఉన్న అధికారులు కూడా చారిటబుల్ ట్రస్ట్ లో భాగస్వాములు అయ్యారు. ఇందులో భాగంగా కళ్యాణదుర్గం రూరల్ పరిధిలోని పాల్వాయి గ్రామంలో తొమ్మిదో తరగతి చదువుతున్న వనిత, గత 12 సంవత్సరాలుగా అనారోగ్యానికి గురై నడవలేని స్థితిలో ఉన్న బాలికను గుర్తించి మూడు చక్రాల సైకిలను ఆ బాలికకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ అందించింది. బాలల దినోత్సవం సందర్భంగా బాలికను ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి వనిత మాట్లాడుతూ పాఠశాలలకు వెళ్లాలంటే ఇతరుల సహాయంతో వెళ్లాల్సి వస్తుందని, మా అమ్మ అంజన్నమ్మ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుందని, గత 16 సంవత్సర క్రితం ప్రమాదంలో మా తండ్రి మరణించినాడని, నా కష్టాన్ని గుర్తించి చైర్మన్ బద్దే నాయక్ సహాయం అందించడంతో భావోద్వేగానికి వనిజ గురయ్యారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మాట్లాడుతూ విద్యార్థి వనిజాకు పదవ తరగతి తర్వాత కూడా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయం అందిస్తామని ట్రస్ట్ చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్, తిప్పేస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కృషితో విగ్రహావిష్కరణ విజయవంతం చేశాం

### కనకదాస్ విగ్రహావిష్కరణతో రాష్ట్రం కళ్యాణదుర్గం వైపు చూపు

### అన్ని కుల సంఘాలను ఆదరిస్తాం

### వైసీపీ నాయకులే కల్తీ నెయ్యి, అక్రమాలకు పాల్పడ్డారు - ఎమ్మెల్యే



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో ప్రజలందరు కృషితో కనకదాసు విగ్రహావిష్కరణ విజయవంతం జరిగిందని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబుకు కురబ కులస్తులు ప్రజావేదికల ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం వైసీపీ నాయకులే అక్రమాలకు, దౌర్జన్యాలకు, పవిత్రమైన తిరుపతి కొండలో కల్తీ నెయ్యి పాల్పడ్డారని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆరోపించారు. మాజీ ఈవో ధర్మారెడ్డి వైసిపి నాయకులు కల్తీ నెయ్యి తో లడ్డులను తయారు చేశారని అక్రమాలు చెప్పడం ఇదే నిజమని ప్రజలందరూ గమనిస్తున్నారు అన్నారు. నియోజకవర్గ ప్రజలు కృషితో విగ్రహావిష్కరణ విజయవంతం జరిగిందని ఆయన అన్నారు. అన్ని కులాల సంఘాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం పెద్ద సంఖ్యలో కురుపులు పాల్గొని ఎమ్మెల్యే సురేంద్రబాబు గజమాలతో సన్మానించి, వారి కుల దుస్తులు కంబిలి, గొర్రె పిల్లను ఎమ్మెల్యేకు బహుకరించి కురబలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కురుబ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డి ఎల్ ఎం గ్రాండ్ లాడ్జి ను ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం టిడిపి సీనియర్ నాయకుడు మరియు యాదవ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ నూతన డిఎల్ఎం గ్రాండ్ లాడ్జిను గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ ఎమ్మెల్యే కు డప్పులు వాయిద్యాలతో టపాసులు పేల్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే డి ఎల్ ఎం గ్రాండ్ లాడ్జ్ ను ఘనంగా ప్రారంభించి ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ వ్యాపారం బాగా జరిగి మీరు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా బాలల దినోత్సవం కార్యక్రమం



**కుందుర్పి, మేజర్ న్యూస్** : మండల వ్యాప్తంగా బాలల దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం కన్నులపండుగ నిర్వహించారు. ప్రతి సంవత్సరం చాచాజీ పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే బాలల దినోత్సవం రోజున కుందుర్పి రాధాస్వామి విద్యాలయంలో ప్రధానోపాధ్యాయులు సుశీలరాజు అధ్యక్షతన నిర్వహించిన బాలలదినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులకు పలు రకాలు ఆటలు, పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. పలువురు విద్యార్థులకు సర్టిఫికెట్ అందించారు. అపిలేపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప అధ్యక్షతన బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఏర్పాటు చేసిన బాలల దినోత్సవం కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల విగ్రహ పునఃప్రతిష్ట

**కుందుర్పి, మేజర్ న్యూస్** : మండల కేంద్రంలో మండల మల్లప్ప దేవాలయం వద్ద నాగుల ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చెరువు కట్ట సమీపంలో వెలసిన శ్రీమండ్ల మల్లేశ్వర స్వామి ఆలయం దగ్గర శిథిలావస్థకు చేరుకున్న నాగులను పునఃప్రతిష్ట కార్యక్రమంలో బాగంగా ఉదయం గణపతిపూజ,స్వస్తి వాచనం, జలాధివాసం, దాన్యాదివాసం, గంగ పూజ, నవగ్రహ పూజ శ్రీ స్వామివారికి జీర్ణోద్ధరణ పనులు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తాదులు, పాల్గొన్నారు.

# గంగవరం గ్రామంలో వైయస్సార్ పార్టీ గ్రామ కమిటీలు, కోటి సంతకాలపై సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని గంగవరం గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం వద్దంటూ కోటి సంతకాల కార్యక్రమం మరియు గ్రామ కమిటీలు ఏర్పాటు విషయంపై వైఎస్ఆర్సీపి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైఎస్సార్సీపి ప్రతినిధి వీరన్న, జడ్పిటిసి భర్త మమతా త్రిలోక్ రెడ్డి, కన్వీనర్ మచ్చప్ప ముఖ్య అతిథులుగా గ్రామ వైసీపీ నాయకులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకూడదని కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొనాలని, అలాగే ఈ కార్యక్రమంలోనే గ్రామ కమిటీలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు నంజుండప్ప, నరసింహప్ప, ప్రసాద్, లక్ష్మీనారాయణ, నరసన్న, సూరన్న, హనుమంతరాయుడు, సునీల్, వెంకటేష్, రవి, రామాంజనేయులు, ఎర్రిస్వామి, నాగేంద్ర, సీనప్ప, పవన్ కుమార్, విజయ్, రామ్మోహన్, నాయుడప్ప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం




**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండలంలోని స్థానిక శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు సుమా ఆధ్వర్యంలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు చాచా నె హ్రూ యొక్క గొప్పతనాన్ని వారు పిల్లల పట్ల కలిగివున్న అభిమానాన్ని కొనియాడి నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి బాలలే రేపటి పౌరులుగా దేశం గర్వించబడే విధంగా తయారు కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు మేధస్సు పెంచే భాండగారాలు

## గ్రంథాల అధికారి మల్లికార్జున

**కనేకల్లు, మేజర్ న్యూస్** : గ్రంథాలయాలు ప్రజలకు విద్యార్థులకు మేదస్సును పెంచే బండగారాలని గ్రంథాలయ అధికారి మల్లికార్జున అన్నారు. కణేకల్ శాఖా గ్రంథాలయం నందు శుక్రవారం ఘనంగా ప్రారంభమైన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మల్లికార్జున మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం ఆదీనములో పనిచేయుచున్న శాఖా గ్రంథాలయం కణేకల్ నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించబడ్డాయి అన్నారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. గ్రంథాలయాధికారి మల్లికార్జున మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాళ్లలో భాగంగా బాలలను దినోత్సవం జరుపుకోవడం మన అదృష్టం అని, మన దేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూకి చిన్నపిల్లలు అంటే చాల ఇష్టం అని, అయన జయంతిని ఈ కార్యక్రమం రూపంలో నిర్వహించుకొనుచున్నామని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పిల్లళచే గ్రంథాలయ ప్రతిజ్ఞ చేపించారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వరకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామని తెలియజేసారు. 14న



బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారుల ను స్మరించడం, 17న కవిసమ్మేళనాలు, సెమినార్లు,18న చిటలేఖనం, వ్యాసరచన, క్విజ్ మొదలుగునవి. 19న దిశాచట్టం పై అవగాహన 20ముగింపు కార్యక్రమం బహుమతి ప్రధానం కావున ప్రతి ఒక్క విద్యార్థి ఆసక్తిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎలిమెంట్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగనాథ్, ఉపాధ్యాయయులు సూర్యకాంతం రెడ్డి, ఇనాయతుళ్ళ రమేష్ వాని వసుందర, గ్రంథాలయధికారి డి మల్లికార్జున, ఓబులేశు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



# దేవి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

## దేవి మాత ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని పాల వెంకటాపురం గ్రామంలో మండల పరిధిలోని పాల వెంకటాపురం గ్రామంలో కొల్లాపూరమ్మ అమ్మ దేవి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవి మాతకు ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఆలయ ధర్మకర్తలు గ్రామ ప్రజలు ఘన సన్మానం చేసి ఆలయంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, దేవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించాలని, ఎమ్మెల్యే అన్నారు. గ్రామాలలో భక్తిశ్రద్ధలతో దేవి మాత విగ్రహావిష్కరణ, కలస ధరస్కం తదితర భక్తి కార్యక్రమాలు నిర్వహించడం శుభశకునం అన్నారు. అనంతరం గ్రామ ప్రజలతో సమస్యలపై ఆరా తీశారు. ఎలాంటి సమస్యలున్న నా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# కోనాపురంలో పీపీఎం ధ్రువపత్రాల పంపిణీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : ప్రతి ఒక్కరు ప్రాపర్టీ కార్డులు క్షుణ్ణంగా పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తేవాలని డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర తెలిపారు. మండల పరిధిలోని కోనాపురంలో శుక్రవారం స్వామిత్వ గ్రామసభ డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామస్తులకు 206 పీపీఎం ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో లాల్ బాషా, పంచాయతీ కార్యదర్శి ఆశిర్ బాబు, వీహెచ్ఏ రాజేశ్వరి గ్రామస్తులు నరేష్, ఈడిగ జగదీష్, సోంపల్లి రామాంజనేయులు, మాజీ సర్పంచ్ వెంకటేశులు, బి రామాంజనేయులు, బోయ ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

## ఉపాధ్యాయుడు నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్** : మండలంలోని రేణుమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సాకే భాస్కర్ అధ్యక్షతన శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. చాచా నెహ్రూ పిల్లల పట్ల ఎంతో ప్రేమ వ్యక్తం చేసే వారిని, చిన్నారులంటే ఆయనకెంతో ఇష్టమని గుర్తు చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా బడి పిల్లలకు పాటల పోటీలు నిర్వహించి, ఉపాధ్యాయులు విజేతలకు బహుమతులను అందజేశారు. త్వరలో పదవీ విరమణ కాబోతున్న సోషియల్ ఉపాధ్యాయులు ముద్దులాపురం నాగరాజు 163 మంది విద్యార్థులకు, 12 ఉపాధ్యాయులు, 2 మధ్యాన్న భోజనం సిబ్బందికి సొంత ఖర్చులు రూ.25వేలు వెచ్చించి ప్రతి ఒక్కరికి ఒక లీటరు స్టీల్ వాటర్ బాటిల్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, దావూద్, వసంతమ్మ, సునీత, వరలక్ష్మి, నాగవేణి, రామాంజి నమ్మ, అనసూయ దేవి, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**తాడిపత్రి, మేజర్ న్యూస్**:పట్టణంలోని 21 వ వార్డు టైలర్స్ కాలనీ లో ఉన్న ప్రకాశం హై స్కూల్ ఆర్పిజి స్కూల్ నందు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా%శీ% లో ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ టీ. హుస్సేన్ భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత తొలి ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అన్నారు. విద్యార్థులకు నెహ్రూ జీవితం గురించి వివరించారు. దేశ స్వాతంత్రం కోసం నెహ్రూ చేసిన పోరాటం, స్వాతంత్రం అనంతరం దేశానికి ప్రధానమంత్రిగా నెహ్రు చేసిన సేవలను విద్యార్థులకు తెలియచెప్పారు. అనంతరం పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సీఈఓ దృష్టికి సమస్యలు తీసుకొచ్చిన గ్రామస్తులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలోని మలక వేముల, సానేవారిపల్లి పంచాయతీ పరిధిలో ప్రజలకు సరియైన మౌలిక వసతులు కల్పించా లని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం సచివాలయాల తనిఖీకి వచ్చిన జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్ దృష్టికి గ్రామస్తులు తెచ్చారు. గ్రామాలలో వీధి దీపాల ఏర్పాటు చేయాలని, తాగునీటి సమస్య పరిష్కరించాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, మలక వేముల క్రాస్ లో రహదారి పనుల కారణంగా అధికంగా దుమ్ము, ధూళీ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ అనారోగ్యాల భారిన పడుతున్నారని వీటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలంటూ ఆయనకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సీఈవో శివశంకర్ మాట్లాడు తూ ప్రభుత్వం అందించి సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందుబాటులో ఉండడానికి ప్రభుత్వం మనమిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వం వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని ప్రతి ఒక్కరు తమ మొబైల్ ఫోన్లో ఇన్స్టాల్ చేసుకోవాలన్నారు. తద్వారా ఇంటి నుండి ప్రభుత్వ సేవలు సంక్షేమ పథకాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత, కొరకు ప్రజలందరూ సాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బండి మల్లికార్జున, గుత్తా సురేంద్ర, గంగాధర, ఎంపీడీవో శకుంతల, పంచాయతీ సెక్రటరీ బాబ్జాన్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతాంగానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి

### జిల్లా రైతు సంఘం కార్యదర్శి పెద్దన్న



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : నానాటికి పెరుగుతున్న సాగు వ్యయం కారణంగా నష్టపోతున్న రైతాంగానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర అందించాలని, విరివిగా పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని శుక్రవారం స్థానిక తాసిల్దార్ నారాయణ స్వామికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగాల పెద్దన్న వినతిపత్రం అందజేశారు. జిల్లాలో మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులకు సరియైన మార్కెట్ సౌకర్యం లేక తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం క్వింటాలు 2400 కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవా లని, అలాగే రైతులు సాగు చేసిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని విరివిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. తీవ్రంగా నష్టపోతున్న రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందంటూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్ల పై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పోతులయ్య ,ఖాదర్ వలీ, సిఐటియు కార్యదర్శి వెంకటేష్, ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి బాబు జాన్, ముస్తఫా, రహీం, పకీరప్ప, నౌషాద్ పలువురు మండల రైతులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ ఈ.డిని మర్యాదపూర్వకంగా కలిసిన రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు



తాడిపత్రి, మేజర్ న్యూస్: అనంతపూర్ జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడి.జి. రామ సుబ్బారెడ్డి ని శుక్రవారం అనంతపూర్ జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ. డి కి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన ఆదరణ 3.0 పథకం రజక సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రతి రజక కుటుంబాలకు వృత్తిపరమైన పరికరాలను ఆదరణ పథకం ద్వారా అందజేసి ఈ పథకం లబ్ధి చేకూరాలని కోరారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమిష్టిఅభివృద్ధితో ముందుకెళ్తుంది. అదేవిధంగా, అనేక చోట్ల ధోబీ ఘాట్ లేక ఇబ్బంది పడుతున్నారు. కనుక నూతన ధోబీ ఘాట్ లు అలాగే దోబీ ఘాట్స్ మరమ్మత్తుల కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తొందరగా విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు.





# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకీ బలం

**- ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**

**మడకశిర, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీకీ కార్యకర్తలే వెన్నెముక అని ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద శుక్రవారం మండల ,క్లస్టర్ ,యూనిట్ గ్రామ ,బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీల అధ్యక్షులు సభ్యులను ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ సన్మానించారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ,రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కన్నా అభివృద్ధిలో మడకశిర ముందు వరసలో ఉందన్నారు. మండల పరిధిలో కళ్యాణి డిఫెన్స్ పరిశ్రమ, అమరా పురంలో వక్క మార్కెట్ అదేవిధంగా ప్రాసెసింగ్ యూనిట్, కృష్ణా జలాలు, సోలార్ హబ్, రైల్వే స్టేషన్, నేషనల్ హైవే , ఆర్డీవో కార్యాలయం రాబోతున్నాయ న్నారు. ద్వారా నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందన్నారు. గతంలో నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన నాయకులు రెవెన్యూ మంత్రిగా వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న మడకశిరకు ఆర్డిఓ కార్యాలయం, వక్క మార్కెట్ తీసుకోరాలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో రెండు ఆర్డిఓ కార్యాలయాలు మంజూరు అయితే అందులో ఒకటి మడకశిర కు రావడం శుభ పరిణామం అన్నారు. నియోజకవర్గంలోని తెదేపా నాయకుల, కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. పదవులు తీసుకొన్న నాయకులు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ బలోపేతం అయ్యేవిధంగా పార్టీ కార్యకర్తలు నాయకులను సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు, పార్టీకి కార్యకర్తలే ముఖ్యమన్నారు. రాజకీయాలలో పదవులు శాశ్వతం కాదని, కార్యకర్తలే శాశ్వతమన్నారు. గ్రామాలలో ప్రతి నాయకులు కార్యకర్తలకు గుర్తించి సమన్వయం చేసుకొని గ్రామాలలో వర్గ పోరు లేకుండా ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు మద్దతుగా ఉండే విధంగా పార్టీ నాయకులు పని చేయాలన్నారు, పట్టణంలో ప్రమాదంగా ఉన్న గుంతలను పూడ్చామని, అంబేద్కర్ సర్కిల్ దగ్గర కల్వర్టును ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా పట్టణంలో రోడ్లను వేయడం జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతినిధులతో కూడిన డిఫెన్స్ పరిశ్రమ, సోలార్ హబ్, నియోజకవర్గంలోని చెరువులకు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను తరలించడం జరుగుతుందన్నారు. గత వైసిపి పాలనలో నియోజకవర్గంలోని హంద్రీనీవా కాలువలో ఒక తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో వక్క రైతులు అధికంగా ఉండడంతో మన ప్రాంతానికి వక్క మార్కెట్ ప్రాసెసింగ్ యూనిట్ ను త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రానికి సుదూరంగా ఉన్న మడకశిర ప్రాంతం నుండి గతంలో రెవెన్యూ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన ప్పటికి భూ సమస్య పట్ల ప్రజలు అనేక ఇబ్బందులతో ఆర్డీవో కార్యాలయానికి తిరుగలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారు తెలిపారు... ఒక సంవత్సరంలోపు మడకశిరలో రైల్వే స్టేషన్ పనులు పూర్తి అయి రైళ్లు రాబోతున్నాయని జీవనోపాధి కోసం బెంగళూరుకు పోతున్న వలస కార్మికులు రైలు ప్రయాణం లో రాకపోకలు సాగించవచ్చునన్నారు. అదేవిధంగా పుట్టపర్తి నుండి హిరియురు, కోడికొండ చెక్పోస్ట్ నుండి షిరా వరకు నాలుగు వరుసల జాతీయ రహదారి మంజూరు కావడం జరిగిందన్నారు, గత వైసిపి మాజీ ఎమ్మెల్యే ధన దాహం వల్ల మడకశిర ప్రాంతంలో ఏర్పాటు కానున్న గార్మెంట్స్ యాజమాన్యం ప్రారంభించకుండా అర్థాంతరంగా నిలిపివేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బెంగళూరుకు వెళ్లి గార్మెంట్స్ యాజమాన్యంతో చర్చించి తిరిగి మడకశిరకు రప్పించి స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సేవ చేసుకుని దర్శన భాగ్యం కల్పిస్తే గతంలో వైసిపి నాయకులు టీటీడీ లెటర్లను అమ్ముకోవడం వైసీపీ పార్టీకి ఆదాయ వనరుగా తిరుమలను చేసుకున్నార న్నారు. గర్భగుడిలో దేవుడు ముందు ప్రమాణం చేసినటువంటి వీరు తిరుపతి ప్రసాదం కల్తీ చేయడం , ఆవు మేత సరిగా తినలేకపోయినందున నెయ్యి కల్తీ అయిందని జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం ఏది చెప్పిన ప్రజలు నమ్ముతారని జగన్మోహన్ రెడ్డి ప్రచారం చేయించడం వంటివి ఎక్కడికక్కడ నాయకులు తిప్పి కొట్టాలన్నారు ,అభివృద్ధి కార్యక్రమాలు వాటితో పాటు సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కూటమి ప్రభుత్వంలో కొనసాగుతుంటే పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ఆయా గ్రామాలలో ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీ వైపు నిలిచే విధంగా గ్రామాలలో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజనప్ప,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర ఒక్కలిగకార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు కన్వీనర్లు జడ్పిటిసి సభ్యులు సింగల్ విండో అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులు, ప్రధాన కార్యదర్శులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సంబరంగా బాలల దినోత్సవం.




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మానవ జీవితంలో ఎటు వంటి ఈర్ష్య, అసూయ, ద్వేషాల కు తావులేని కాలం బాల్యమని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి బాల్యం నుండి క్రమశిక్షణ లక్ష్యాలను అలవర్చుకోవాలని వాటిని సాధించడానికి కృషి చేయాలని శుక్రవారం స్థానిక పీవీఎస్ పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవం కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటాచలపతి పేర్కొన్నారు. స్వతంత్ర భారతావని తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ కు చిన్నపిల్లలు అంటే చాలా ఇష్టమని దేశం లోని పిల్లలందరూ ఆయనను చాచా నెహ్రూగా పిలుచుకోవడం జరుగుతోందన్నారు. బావి భారత పౌరులైన చిన్నారుల కు దిశా నిర్దేశం, వారి భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించడానికి ప్రతిఏటా నెహ్రూ పుట్టినరోజున నవంబర్ 14న బాలల దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవం ప్రాధాన్యతను, దేశానికి పండిట్ జవహర్లాల్ నెహ్రూ అందించిన సేవలను వివరించారు. ఈ సందర్భంగా టీవీఎస్ పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు మిఠాయిలు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పివి నాయుడు, ప్రిన్సిపల్ మనీషా, పి ఈ టి జ్యోతి యాదవ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు పాటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులందరూ చాచా నెహ్రూ కి ఇష్టమైన గులాబీ ఆకారంలో కూర్చుని విన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి, పిడి చామంతి, రేఖ నాథ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక శాంతి ఆనంద పాఠశాలలో బాల బాలికలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి పరీక్షలు నిర్వహించారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పూల

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పి కొత్తపల్లి గ్రామంలో ఆహ్వానం దేవిరెడ్డి జయ చంద్రారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి పాల్గొని వారి ఆదిత్యాన్ని స్వీకరించారు. ఆయ నను దృశ్యాలువలతో సన్మానించారు. నూతన గృహ నిర్వాహకు లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరణ



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ నూతన ఎంపీడీవో గా ఎన్. అశోక్ కుమార్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బుక్కపట్నం మండలం డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తున్న అశోక్ కుమార్ రెడ్డి పదోన్నతి పై మండలానికి ఎంపీడీవో గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోకు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఎంఈఓ లు పూల మాలలు వేసి, దృశ్యా లువలు కప్పి సత్కరించి అభినం దనలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



## ఓం నమో భగవతే వాసుదేవాయ నమః

### శ్రీ భాగవత పఠన శ్రవణ యజ్ఞం

**నార్పల మేజర్ న్యూస్:** నార్పల మండలంలోని గడ్డంనాగేపల్లి గ్రామం లో గత రెండు సంవత్సరాల నుండి శ్రీ భాగవత పఠన శ్రవణ యజ్ఞం నిర్వహించుతున్నారు. అలాగే ఈ సంవత్సరం కూడ శ్రీ శ్రీ కోదండ రామాలయం లో ఈనెల 8వ తేది శనివారం ఉదయం నుంచి 14వ తేది శుక్రవారం వరకు భాగవత పఠణ శ్రవణ యజ్ఞం లో 18 స్కంధములు ఏకతాటిగా చదవడానికి గ్రామ పెద్దలు, ప్రజలు నిశ్చయించారు. శ్రీ భాగవత పఠన శ్రవణ యజ్ఞంలో శ్రీ కోదండ రామాలయం ఆలయం గుడి చుట్టూ స్వామివారి సంకీర్తనలతో స్వామి వారిని ఊరేగించారు. భాగవతం జయప్రదం అయిన శుభ సందర్భముగా గ్రామంలో అన్నదానం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు . భాగవత సప్తదులకు శాలువాలతో సత్కరించారు.

## ఘనంగా 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్



జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం ఆదీనములో పనిచేయుచున్న శాఖా గ్రంథాలయం పెద్దవడుగూరు నందు ఈరోజు శుక్రవారం 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించబడ్డాయి. లిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల %వీజూ%-2 శ్రీ. గురు ప్రసాద్ గారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ బాబు మరియు ఎంపీపీ మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గౌసియా బేగం ఉపాధ్యాయయులు షేక్షావలి విచ్చేసి ముందుగా నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారులి .అనంతరం %వీజూ%-2 లిశ్రీ గురు ప్రసాద్ గారు మాట్లాడుతూలి గ్రంథాలయ వారోత్సవాళ్లలో భాగంగా బాలలను దినోత్సవం జరుపుకోవడం మన అదృష్టం అని. మన దేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రు గారికి చిన్నపిల్లలు అంటే చాలా ఇష్టమని అయన జయంతిని ఈరోజు ఈ కార్యక్రమం రూపంలో నిర్వహించుచున్నారు అని తెలిపారు.అనంతరం ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ బాబు మాట్లాడుతూలి ఉపాధ్యాయులు పిల్లల చే గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. మరియు ఎంపీపీ మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లిగౌసియా బేగం వారు మాట్లాడుతూలి చిన్నతనం నుంచే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవడం చాలా మంచిది అలాగే స్కూల్ పిల్లలు అందరూ వచ్చి గ్రంథాలయంలో చిన్నపిల్లల పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుని జ్ఞానం పెంపొందించుకోవాల్సిందిగా వారు కోరినారు అలాగే గ్రంధాలయాధికారి లివెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూలి ఈ గ్రంధాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వరకు వివిధ కార్యక్రమంలో నిర్వహించడం జరుగునని 20వ తేదీన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు రోజువారి కార్యక్రమంలో విధంగా జరుగును

14 14వ తేదీ న బాలల దినోత్సవం
15 నా పుస్తక ప్రదర్శన
16 నా గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించడం
17 నా కవిసమ్మేళనాలు, సెమినార్లు
18 తేదీన చిటలేఖనం, వ్యాసరచన, క్విజ్ మొదలుగునవి
19 నా దిశాచట్టం పై అవగాహనా
20 నాముగింపు కార్యక్రమం బహుమతి ప్రధానం

కావున ప్రతి ఒక్క విద్యార్థి ఆసక్తిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పి.వెంకటేశ్వర్లు ఉపాధ్యాయుడు షేక్షావలి విద్యార్థిని విద్యార్థులు, మరియు గ్రామ పెద్దలు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేదిత చట్టం పగడ్బందీగా అమలు చేయాలి.

### డా. ఈ బి దేవి . డి యం ఎచ్ ఓ.

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నివారణ చట్టంపై జిల్లాలో పనిచేస్తున్న ఆరోగ్య విద్య బోధన సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నివారణ చట్టం,రిజిస్ట్రేషన్ అయినటువంటి స్కానింగ్ సెంటర్లను ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు నియమించబడ్డ వైద్యాధికారులు సహాయ సూపర్వైసింగ్ కింద డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు నియమించడం జరిగినదని ఈ సందర్భంగా డాక్టర్ ఇ బి దేవి మాట్లాడుతూ ఇచ్చిన స్కానింగ్ సెంటర్స్ ని చెక్లిస్ట్ ప్రకారంగా స్కానింగ్ సెంటర్లను సందర్శించి లోపాలను గుర్తించి నిర్వహణ విధానాలను నమోదు చేసి తగిన చెక్ లిస్టులను కార్యాలయం లో అందించాలని ఆదేశించారు అలాగే బాల్య వివాహాలు టీనేజ్ ప్రెగ్నెన్సీలను గుర్తించి వాటి యొక్క అనర్థాలను కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా తెలియజేయాలని గ్రామస్థాయి మరియు పట్టణ స్థాయిలో ఏఎన్ఎం, ఆశాలు,



అంగన్వాడి వర్కర్స్, ఎమ్మెల్ హెచ్పి లు కలసి గృహ దర్శనములు చేసేటప్పుడు బాల్య వివాహాలు మరియు యుక్త వయసు గర్భవతులు, మరియు మహిళా సాధారికత మహిళల యొక్క అభివృద్ధి మహిళల యొక్క హక్కుల చట్టాలు బేటి బచావో బేటి పడావో బాలిక విద్య గురించి ఫోక్సో చట్టం, పిసి పి అండి టి యాక్ట్ చట్టం పై అవగాహన కల్పించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ జయలక్ష్మి , డాక్టర్ విష్ణుమూర్తి, డెమో నాగరాజు, హెచ్ ఈఈ ఓ త్యాగరాజు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, గంగాధర్, వేణు, విజయ్, వెంకటేష్, కిరణ్, లీగల్ కన్సలెంట్, ఆషారాణి, మరియు హాజరు కావడం జరిగినది.





# నిండా నిర్లక్ష్యం...

**అత్యవసర వైద్య విభాగంలో కింద పడిపోయినా రోగి**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఇంతటి దౌర్భాగ్యం**

**అనునిత్యం ఘటనలు జరుగుతున్న మేల్కొని యంత్రాంగం**

**పట్టించుకోని సిబ్బంది**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సిబ్బంది అధికారుల నిర్లక్ష్యం ఓ రోగి ప్రాణం మీదకు తెచ్చింది. అత్యవసర వైద్య విభాగంలోని డ్రెస్సింగ్ రూమ్ లో వైద్యం కోసం వచ్చిన రోగి కిందకు పడిపోయాడు. దీంతో సిబ్బంది నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణమని పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో వారు తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు నిస్సిగ్గుగా ఎప్పుడో తీసిన ఫోటోలను పత్రికలు ప్రచురిస్తున్నాయని దౌర్భాగ్యమైన సమాధానాలను చెబుతూ తమ నీచపు బుద్ధిని చూపుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాల మీదకు వస్తున్న వారిలో ఏమాత్రం మార్పు రావడం లేదు. వీరి దౌర్భాగ్యమైన పరిస్థితికి రోగులు రోజురోజుకు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితికి అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే ప్రధాన కారణం అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలోనూ ఎక్సరే విభాగంలో పైనుంచి పెచ్చులూడి ఉద్యోగుల ప్రాణాలు మీదుకు వచ్చిన ఘటన మరువకముందే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో కనీస వైద్య సదుపాయాలను కల్పించడంలో అధికారులు తీవ్ర అలసత్వం వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత కొద్ది రోజుల నుంచి చోటు చేసుకుంటున్నా వ్యవహారంలో అధికారులు తమ మొద్దు నిద్రను వీడడం లేదు. కనీస పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసారని దీనితో సౌకర్యాల లేమితో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని విమర్శిస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో ఇంతటి దౌర్భాగ్యమైన వసతులు ఉంటాయి అని తీవ్రంగా ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇక్కడ ఉన్న అధికారులు కేవలం ఫోటోలకు ఫోజులు అందించడం కాదు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వాటికి సమాధానం చెప్పాలని కోరుతున్నారు.

